చురక

అభివృద్ధి సంక్షేమం
అవేనంట వారి కళ్లు
దేశంలో ఏడబాయె
దారి తప్పి ఇన్నేళ్లు.
చుట్టూర సురసుర
సమస్యల నిప్పులు
కాల్చుతున్నా ప్రజలను
కాంచలేదా తిప్పలు

-వేల్పుల
నారాయణ

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

శ్రీరామ నవమి నాడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: శ్రీరామ నవమి నాడు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. కాగా శ్రీరామ నవమి శోభాయాత్రకు బిజెపి ఎంఎల్ఏ రాజా సింగ్ నేతృత్వం వహించబోతున్నారు. అధికారిక క్యాలండర్ ప్రకారం ఏప్రిల్ 17న(బుధవారం) ప్రభుత్వం సెలవుగా ప్రకటించింది. హైదరాబాద్ లో రాజా సింగ్ రామనవమి శోభా యాత్రకు నేతృత్వం వహించనున్నారు. యాత్ర కోసం ఆయన ఇటీవల వాలంటీర్ మీటింగ్ ను కూడా నిర్వహించారని భోగట్టా. సోషల్ మీడియాలో రాజా సింగ్ ధూల్ పేట్ లోని ఆకాశ్ పురి హనుమాన్ మందిరం నుంచి ఏప్రిల్ 17న శ్రీరామ నవమి యాత్ర మొదలవుతుందని, స్వచ్ఛంద కార్యకర్తలు దీనిని విజయవంతం చేయాలని రాశారు.

హైదరాబాద్ మంగళవారం 16-4-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:193 పేజీలు:6 వెల: రూ.1/-

సమన్వయంతో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహణ

-సమన్వయ సమావేశంలో తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్): త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను పారదర్శకంగా, ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఉభయ రాష్ట్రాల అంతర రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై నేడు డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సమన్వయ సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రవీ గుప్త, అడిషనల్ డీజీలు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అడిషనల్ డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సయిజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ, తెలంగాణా పీసీసీఎఫ్ ఆర్.ఎం. దొబ్రియెల్, ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి లు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మే 13 న జరిగే పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయ సమావే శాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేశామని, శాంతి భద్రతల పరిస్థితి కూడా పూర్తిగా అదుపులో ఉందని, ఇదే రకమైన వాతావరణాన్ని పోలింగ్ వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాలనుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా ఆయా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్-పోస్టులలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఇప్పటికే, తెలంగాణా ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఆటవీ శాఖకు సంబం ధించి మూడు అంతరాష్ట్ర చెక్-పోస్టు లు, ఎక్సయిజ్ శాఖ ద్వారా ఎనిమిది, 224 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల ద్వారా 7 చెక్-పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటలపాటు పటిష్టమైన గస్తీని ఏర్పాటుచేశామని వివరించారు. తెలంగాణ లో తీవ్రవాద ప్రాబల్యం లేదని, చత్తీస్గఢ్ నుండి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరురాష్ట్రాల పోలీసులు, కేంద్ర పోలీస్ బలగాల మధ్య పటిష్టమైన సమన్వయంతో పనిచేస్తున్నామని తెలియ చేశారు. ఆంధ్ర ప్రదేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ, లోక్ సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నందున, ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తెలంగాణాతో పూర్తిస్థాయి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నాయి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో గంజాయి మాదక ద్రవ్యాలు, గుడంబా నిరోధానికి గాను ఆపరేషన్ పరివర్తన పేరుతొ చేపట్టిన స్పెషల్ డ్రైవ్ సత్ఫాలితాలనిచ్చిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ కు ఉన్న వివిధ రాష్ట్ర సరిహద్దుల్లో పలు శాఖల ద్వారా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ మద్యం రవాణా, డబ్బు పంపిణి, వివిధ వస్తువుల రవాణాను కట్టుదిట్టటంగా అడ్డుకుంటున్నామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మంచి సమన్వయంతో పనిచేస్తునాన్నయని స్పష్టం చేశారు.

కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడడంపై కోర్టు అగ్రహం

- మరోసారి ఇలా చేయొద్దంటూ రౌస్ ఎవెన్యూ కోర్టు వార్నింగ్

న్యూఢిల్లీ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : లిక్కర్ పాలసీ స్కాం కేసులో జైలుపాలైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు కోర్టు సోమవారం వార్నింగ్ ఇచ్చింది. కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే బదులు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. మరోసారి ఇలా చేయొద్దంటూ రౌస్ ఎవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా హెచ్చరించారు. అనంతరం జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 23 వరకు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కోర్టు నుంచి కవితను అధికారులు తీహార్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కవిత మళ్లీ మీడియాతో మాట్లాడారు. న్యాయమూర్తి హెచ్చరికలను పెడచెవిన పెట్టి మీడియాతో మాట్లాడారు. ఇది సిబిఐ కస్టడీ కాదని, బిజెపి కస్టడీ అని వ్యాఖ్యానించారు. 'ఇది సిబిఐ కస్టడీ కాదు.. బిజెపి కస్టడీ. రెండు నెలల నుంచి అడిగిందే అడుగుతున్నారు. బయట బిజెపి అడిగిందే.. లోపల సిబిఐ అడుగుతోంది. ఇందులో కొత్తది ఏమీ లేదు' అని కవిత ఆరోపించారు. మధ్యంతర బెయిల్ కోసం కవిత పెట్టుకున్న పిటిషన్ ను కోర్టు ఇప్పటికే తోసిపుచ్చింది. రెగ్యులర్ బెయిల్ పై దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు ఈ నెల 16న విచారించనుంది.

సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

హైదరాబాద్, ఏప్రిల్ 15ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పలువురు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. తాజాగా బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తదితరులు ఉన్నారు. అంతకుముందు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజగోపాల్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకువచ్చాం

-ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం

-'ఏఎన్ఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏఎన్ఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తు?న్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకువచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది."నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ (ఎలక్టోరల్ బాండ్ల పథకం) మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు" అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు.

సంఘవ్యతిరేకులతో రాహుల్ 'రహస్య ఒప్పందం'...

ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందుకున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష 'ఇండియా' కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది.

14 వాగ్దానాలతో బిజెపి మేనిఫెస్టో విడుదల

న్యూఢిల్లీ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్‌సభ ఎన్నికల కోసం అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ (బిజెపి) తమ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో తమ మేనిపెస్టోను వెలువరిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంకల్ప్ పత్ర పేరిట ఈ ఎన్నికల ప్రణాళిక పత్రాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు. మేనిఫెస్టోకు మోడీ కి గ్యారంటీ అనే శీర్షిక పెట్టారు. బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన పమేనిఫెస్టో విడుదల కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షులు జెపి నడ్డా, ఈ ఎన్నికల పత్రం రూపకల్పన కమిటీ ఛైర్మన్ రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర నేతలు హాజరయ్యారు. ఈసారి బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఏముంటుందో అనే తీవ్ర ఉత్కంఠత నెలకొంటూ వచ్చింది. ఈ దశలో 14 వాగ్దానాలతో ఈ ఎన్నికల పత్రం వెలువరించారు. ఇందులో ప్రత్యేకించి మహిళా సాధికారికత, యువజన అభ్యున్నతి, పేదల సంక్షేమం వంటి కీలక అంశాలు ఉన్నాయి. తమది జ్ఞాన్ గరీబు, యువ, అన్నదాత, నారీ ప్రగతి లక్షాలను సంతరించుకున్న మేనిఫెస్టో అని బిజెపి వర్గాలు ఈ నేపథ్యంలో తెలిపాయి. ప్రత్యేకించి భారతదేశ సౌభాగ్యం, అంతర్జాతీయ సంబంధాల మెరుగుదల, దేశ వారసత్వ సంపద ఇనుమడింపచేయడం వంటివి కూడా పొందుపర్చారు.

ప్రత్యేకించి ఈసారి మేనిఫెస్టోలో ప్రతిపాదించిన అంశాలు ఇవే

1 దేశంలో జమిలి ఎన్నికలు (ఒకే దేశం ఒకే ఎన్నికలు), ఉమ్మడి ఎలక్టోరల్ జాబితా

2 పేదలకు ఉచిత రేషన్, మంచినీరు, గ్యాసు కనెక్షన్లు

3 ఉమ్మడి పౌరస్మృతి పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావడం

4 పిఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం (బిజిలి) యోజన పరిధిలో పేదలకు జీరో ఎలక్ట్రిసిటి బిల్లు

5 దేశంలో 3 లక్షల మంది లక్‌పతి దీదీలు

6 సర్వేకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, స్త్రీలలో తలెత్తే ఎముకల అవలక్షణాల సమస్య నివారణలపై ప్రత్యేక దృష్టి

7 మహిళా శక్తి వందన చట్టం పూర్తి స్థాయి అమలు, మహిళలకు మరిన్ని వాష్‌రూంలు

8 వందేభారత్ రైలు వ్యవస్థ విస్తరణ, రైళ్లలో ప్రయాణాల వెయిటింగ్ లిస్ట్ పద్ధతి ఎత్తివేత

9 అమృత్ భారత్, నయో భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం

10 కొత్త విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, మెట్రో వాటర్ మెట్రోల ఏర్పాట్లు

11 గిగ్ వర్కర్లు, వలసకార్మికులు, టాక్సీ డ్రైవర్లు, ఇంటిపని వారిని ఇ శ్రమ్ పోర్టల్‌లో చేర్చడం

12 హైవేలలో ట్రక్కు డ్రైవర్లకు అధునాతన సౌకర్యాలు

13 ప్రపంచవ్యాప్తంగా రామాయణ ఉత్సవ్ నిర్వహణ

14 అయోధ్యలో పర్యాటకం, అనుబంధ సౌకర్యాలు విస్తరించడం, ఇది కాకుండా భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వ లక్ష సాధనకు మరింత పాటుపడటం

ఉచిత రేషన్ మరో ఐదేండ్లు

మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ తమ పార్టీ ప్రజల జీవన హుందాతనం, జీవన ప్రమాణం, భారీ పెట్టుబడుల క్రమంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల దిశలో మేనిఫెస్టోను రూపొందించిందని తెలిపారు. ప్రజల మర్యాదకర జీవితానికి మోడీ గ్యారంటీ ఉంటుంది. జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కరోనా కష్టకాలంలో నిరుపేదలకు అందించిన ఉచిత రేషన్ వచ్చే ఐదేళ్లు సాగుతుందన్నారు. ఇక ప్రజలకు ఇప్పుడు జన్ ఔషధీ కేంద్రాల నుంచి 80 శాతం తగ్గింపు ధరలకు అందుతోన్న ఔషధాలు ఇకపై కూడా అందుతాయి. కాగా ఈ కేంద్రాలను ప్రభుత్వం విస్తరిస్తుంది. ఆయుష్మాన్ భారత్ పరిధిలో రూ. 5 లక్షల వరకూ ఇప్పుడు అందుతున్న చికిత్స కొనసాగుతుంది. 70 ఏండ్లు పై బడ్డ వారిని, ట్రాన్స్‌జెండర్స్‌ను కేడా ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి చేర్చడం జరుగుతుందని ప్రధాని తెలిపారు. 75 ఏండ్లు దాటిన వారిని ఉచిత చికిత్సల సేవల పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ముద్ర యోజన పరిధిలో ఇప్పుడున్న రుణ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ 20 లక్షలకు పెంచుతారు. ఇక వందేభారత్ రైళ్లలో మూడు రకాలు ఉంటాయని, వీటిని వందేభారత్ స్లీపర్లు, వందేభారత్ ఛెయిర్, వందేభారత్ మెట్రోలుగా సాగుతాయని వివరించారు. తిరిగి తమ ప్రభుత్వం వస్తే బుల్లెట్ ట్రైన్‌ను ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ భారతదేశాల ప్రాంతాలకు కూడా విస్తరించేందుకు సర్వే జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల ఇళ్ల నిర్మాణాలు, అన్ని ఇండ్లకు పైప్‌లైన్ గ్యాస్ సమకూర్చడం జరుగు తుందన్నారు. మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ మేనిఫె స్టోలోని విషయాలను తూచా తప్పకుండా అమలు చేసి తీరడం అనేది బిజెపికే చెల్లుతుందని, ఈ విషయం 2019 ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని అంశాల అమలుతో ప్రజలకు ఇప్పటికే విదితం అయిందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోకు మోడీ గ్యారంటీ అనే పేరు పెట్టింది ఇందుకే అన్నారు.

మోడీ గ్యారంటీ తిరుగులేనిది: 24 క్యారెట్ బంగారమే

మోడీ గ్యారంటీలకు తిరుగులేదని బిజెపి సీనియర్ నేత ఒకరు మేనిఫెస్టో నేపథ్యంలో తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటెయ్యండి.. ఐదు గ్యారంటీలు పొందండి.. మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్, ఏప్రిల్ 15: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కేంద్రంలో అధికారంలోకి రాగానే ఐదు గ్యారెంటీలు అందిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే 5 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతు న్యాయం పేరిట మొదటి గ్యారెంటీ అమలు చేస్తామని, యువ న్యాయ్ పేరిట యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడమే కాకుండా గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారికి ప్రతి నెలా 8,500 చొప్పున ఏడాది పాటు అందిస్తామన్నారు. మహిళలకు న్యాయం చేసేందుకు దేశంలోని ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు అందిస్తామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే కార్మికులతో పాటు అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచు తామన్నారు. బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని, పదేళ్లలో కనీస మద్దతు ధర కూడా కల్పించలేదన్నారు. ఢిల్లీలో దీక్ష చేపట్టిన ఎందరో రైతుల ప్రాణాలు బీజేపీ బలి తీసుకుందన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే బీజేపీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం కట్టబెట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ప్రారంభించామన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రతి హామీని పూర్తి చేస్తామని, లేకపోతే అప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమను ప్రశ్నించాల న్నారు. పెద్దపల్లి జిల్లాలోని టేలండ్ ప్రాంతా రైతులకు సాగునీరు అందించేందుకు తనతో పాటు ఎమ్మెల్యేలు చేస్తున్నారని దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పత్తిపాక రిజర్వాయర్ను ఐదేళ్లలో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్, ప్రేమ్ సాగర్ రావు, లక్ష్మణ్ కుమార్, వివేక్, పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణ తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో పెద్ద మెజారిటీతో గెలుస్తున్నం.. వరంగల్‌లో వంద శాతం విజయం మనదే : కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 15 వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.

వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయమై పోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు.

అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. నాయకుల వలసల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌తోనే ఉందన్నారు.

ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని సూచించారు. ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి బీఆర్ఎస్ గెలుపు కోసం కదంతొక్కాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు సమిష్టిగా పనిచేస్తామని, నాయకత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తామని నేతలంతా వాగ్దానం చేశారు.

నేటి కందం- నేటికీ అందం

ఈనాటి దినము నందున
మానితమైనట్టి రైలు మార్గము లోనన్
థానే బంబేల నడుమ
జ్ఞానులతో మొదటిరైలు చక్కగ నడచెన్

(16-4-1853 భారత్ లో మొదటి రైలు నడిచిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

సెల్ టవర్ రేడియేషన్ ప్రమాదకరమా...?

శాస్త్రసాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుతున్నాడు. చరవాణి శరీరంలో మరో అంగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్ ఫోన్ల వాడకం గ్రామీణ భారతానికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మెబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్), 7.73 లక్షల మెబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు.

టవర్ రేడియేషన్ ప్రభావం:

రేడియోషన్‌లలో ఎక్స్-రే లాంటి అయొనైజింగ్ వికిరణాలే కాకుండా సెల్ టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్ టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్ టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతో పాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కాన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్ల లోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు.

సెల్ టవర్ వికిరణాల దుష్ప్రభావాలు:

సెల్ టవర్ల స్థాపకకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ, జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్ టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతో పాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు కాన్సర్‌తో పాటుగా నిద్ర లేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతి మరుపు, తల నొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతి చర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్ కౌంట్, చలనశీలతలు పడి పోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్ ఫోన్ వాడకం పెరిగినా మెదడు వాపు, తల నొప్పి, వినికిడ సమస్య, అనవసర ఆందోళన రుగ్మతలు (న్యురోసిస్) కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె (స్కుల్), మృదు కణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. విద్యాలయాలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్ టవర్లు ఉండడం శాశ్వితంగా అనారోగ్యకరం, అతి ప్రమాదకరం. అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయు వాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్ టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి.

జాగ్రత్తలే శ్రీరామ రక్ష:

సెల్ టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్ ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్ ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయం సెల్ ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవడం, టవర్లకు దూరంగా ఆవాసాలు ఏర్పరుచుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

19 ఏప్రిల్ 2024న సాఫీగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడడానికి 350 మంది పరిశీలకులను ఈ సి ఐ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:21 రాష్ట్రాల్లోని 102 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 19, 2024న పోలింగ్ జరగనుంది, ఇందుకోసం 127 మంది సాధారణ పరిశీలకులు, 67 మంది పోలీసు పరిశీలకులు మరియు 167 మంది వ్యయ పరిశీలకులు నియమించబడ్డారు. నామినేషన్ యొక్క చివరి తేదీ అంటే 26 మార్చి, 2024 కంటే ముందు అందరూ నియోజకవర్గాల్లో నివేదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, మరియు ఎన్నికల కమిషనర్ఎన్. జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్లకు వేసవి వేడిని ఎదుర్కోవడానికి అన్ని సౌకర్యాలఉండేలా చూడాలని, ముఖ్యంగా మొదటి దశ ఓటింగ్‌కు దగ్గరలో ఉన్నందున ఎలాంటి బహుమతులు పంచకుండా చూడాలని , బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలని, శాంతిభద్రతలను పటిష్టంగా పర్యవేక్షించాలని పరిశీలకులను కోరారు.

అన్ని నియోజక వర్గాల్లో ముందస్తుగా పోలింగ్‌కు సంసిద్ధత మరియు వాటాదారులకు అంటే అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలకు సమ స్థాయి పోటి నియమాలను నిర్ధారించడం

మొత్తం ఎన్నికల ప్రక్రియ వరకు వారికి కేటాయించబడిన పార్లమెంటరీ నియోజకవర్గంలో వారు భౌతికంగా అందుబాటులో ఉండేందుకు

వారి మొబైల్/ల్యాండ్‌లైన్/ ఇమెయిల్/ బస మరియు సర్క్యులేషన్ యొక్క సమాచారాన్ని విస్తృత ప్రచురణ, తద్వారా వారు సాధారణ ప్రజలకు/ అభ్యర్థి మరియు రాజకీయ పార్టీలకు రోజువారీగా వారు నిర్దేశించిన నంబర్లు/చిరునామాలలో అందుబాటులో ఉంటారు,

వారి సమక్షంలో బలగాల విస్తరణ

కేంద్ర బలగాలు/రాష్ట్ర పోలీసు బలగాలు మోహరింపు ఏ రాజకీయ పార్టీ/అభ్యర్థికి అనుకూలంగా కాకుండా తటస్థంగా

ఉపయోగించబడేవిధంగా

ఈ వీ ఎం లు/ వీ వీ పాట్లు వారి సమక్షంలో పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ చేయడం

85+ వయస్సు వృద్ధులు మరియు దివ్యాంగులకు ఎన్నికల విధులు, అవసరమైన విధులు మరియు సేవా ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఇంటి ఓటింగ్ ప్రక్రియ సులభతరం చేయడం

ఎలక్టోరల్ రోల్స్ రాజకీయ పార్టీలకు మరియు పోటీలో ఉన్న అభ్యర్థులకు సరఫరా చేయబడతాయి

వల్నరబిలిటీ మ్యాపింగ్‌ను జిల్లా యంత్రాంగం న్యాయంగా పూర్తి చేసి మరియు తదనుగుణంగా రవాణా మరియు కమ్యూనికేషన్ ప్రణాళిక

మైక్రో అబ్జర్వర్‌ల విస్తరణ

అభ్యర్థులు / వారి ప్రతినిధులందరి ముందుఈ వీ ఎం లు/ వీ వీ పాట్లు ని కమిషన్ చేయడం

ఈ వీ ఎంస్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించండం మరియు అభ్యర్థులందరి అధీకృత ఏజెంట్ల ఉనికిని నిర్ధారించడం

అన్ని ఫిర్యాదుల పరిష్కార విధానాలు అమలులో ఉండేలా నిర్ధారించడం

సకాలంలో దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి అధికారం ఉన్న అధికారి యొక్క మొత్తం బాధ్యతతో జిల్లాల్లో ఏకీకృత కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడేవిధంగా నిర్ధారించడం .

100% ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పోలింగ్ రోజుకు ముందే జరిగేలా నిర్ధారించడం

సి-విజిల్, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, సక్షం యాప్, ఎన్‌కోర్, సువిధ యాప్ వంటి అన్నిఐ టి అప్లికేషన్‌లు,ఎన్నికల సిబ్బంది ఉపయోగించడానికి వారికి సరైన శిక్షణ ఇవ్వబడేలా నిర్ధారించడం

కౌంటింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు మొదలైన వారితో సహా పోలింగ్ సిబ్బంది అందరికీ శిక్షణ సక్రమంగా నిర్వహించబడింది/ఇవ్వబడిందని నిర్ధారించడం

నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించడం మరియు అన్ని పోలింగ్ స్టేషన్‌లలో హామీ ఇవ్వబడిన కనీస సౌకర్యాలు ఉండేలా చూసుకోవడం

ఓటర్ల సౌకర్యార్థం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు సహాయ బూత్ ఏర్పాటు, వికలాంగులు, శారీరక వికలాంగులు, మహిళలు, వృద్ధులు, కుష్టువ్యాధి పీడిత ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం.

క్యూలో వేచి ఉన్న ఓటర్లకు తాగునీరు, షెడ్లు/షామ్యానాలు మరియు పోలింగ్ సమయంలో పోలింగ్ స్టేషన్ల వెలుపల కూర్చోవడానికి సరైన సిట్టింగ్ ఏర్పాట్లు

ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిస్టిక్స్ నిఘా బృందాలు, వీడియో వీక్షణ బృందాలు, సరిహద్దు చెక్‌పోస్టులు, నాకాస్ మొదలైనవి తమ పనిని 24 గంటలూ నిర్వహిస్తూ నగదు, మద్యం, ఉచితబీడీలు, పొగాకు ఉత్పత్తులు డ్రగ్స్/ మాదక ద్రవ్యాల తరలింపు, పంపిణీ జరగకుండా కృషి చేస్తున్నారని నిర్ధారించడం

రాజకీయ ప్రకటనలు మరియు చెల్లింపు వార్తల ముందస్తు ధృవీకరణ కోసం మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీల ద్వారా సరైన నిఘాను నిర్ధారించడం

అబద్ధపు వార్తలు /తప్పుడు సమాచారాన్ని సకాలంలో అరికట్టడం మరియు సానుకూల సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి వాటిని నిర్ధారించడానికి కేంద్ర పరిశీలకులునిర్దేశించబడ్డారు.

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయాలి

-టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపు

అమరావతి ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీని(భూస్థాపితం చేయాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు.

పాయకరావుపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ''ఎన్నీలకు సంబంధించి 27 పథకాలను జగన్ రద్దు చేశారు. అంబేద్కర్‌కు భారత రత్న రావడానికి మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలి.

ఆయన రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పది. అంబేద్కర్ ఆశయాలను జగన్ తుంగలో తొక్కాడు. జగన్ వస్తే గంజాయి వస్తుంది. అంటరానితనాన్ని టీడీపీ నిషేధించింది.

రూ.500 కోట్లతో జగన్ ప్యాలెస్ కట్టుకుని.. ప్రజలకు మాత్రం చిన్న ఇల్లు కట్టించలేకపోయాడు.

మేం ఓట్లేయం..! స్వయంభువరం గ్రామస్తుల తీర్మానం

అమరావతి, ఏప్రిల్ 15:అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని మూల స్వయంభువరం గ్రామ ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించారు. దశాబ్దాలుగా పరవాడ ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కర్మాగారం నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి వల్ల తమ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని, కాలుష్యం వల్ల అనేక మంది రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా గ్రామాన్ని తరలించాలని పాలకులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కాగా, 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించిన తొలి గ్రామం ఇదే.

చిక్కిన గోల్డ్ ఫిష్- రెండు చేపల ధర రూ.4లక్షలే

అమరావతి, ఏప్రిల్ 15:ఓ మత్స్యకారుడు సముద్రంలో చేపల వేలకు వెళ్లాడు. అలా వెళ్లిన సదరు మత్స్య కారుడికి లక్ కలిసొచ్చింది. అంతే రాత్రికి రాత్రే లక్షాధికారి అయ్యాడు. అంతర్వేది సాగర తీరంలో ఓ మత్స్యకారుడికి గోల్డెన్? చాన్స్ దక్కింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుడి వలకు చేపలు చిక్కాయి. ఈ సారి వల లాగుతుంటే బరువు ఎక్కువనిపించింది. సరే తన పంట పండిందని సహచర జాలర్లతో కలిసి వలను లాగాడు. అంతే ఆశ్చర్యం. ఆ జాలరి ఇంట నిజంగానే బంగారం పండింది. తీరా వలలో రెండు భారీ కిచిడీ చేపలు వలలో చిక్కిన కిచిడీ చేపల్ని (గోల్డెన్ ఫిష్) ఆ మత్స్యకారుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిపల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో వేలం వేయగా ఓ వ్యాపారి రూ.4 లక్షలకు కొనుగోలు చేశారు. దీంతో ఆ మత్స్యకారుడు ఆనందంలో మునిగి తేలుతున్నాడు. తనకు లభించిన ఈ జాక్పాట్తో తన కుటుంబం ఆర్థిక బాధలు తీరిపోతాయని హర్షం వ్యక్తం చేశాడు.

ఈ కిచిడి చేపను గోల్డెన్ ఫిష్ అని పిలుస్తారు. మగ కచిడి చేప ఉదరభాగంలో ఔషధ గుణాలు ఉంటాయి. మరికొన్ని ఔషధాల తయారీలో కూడా ఈ చేప శరీరభాగాల్ని ఉపయోగిస్తారు.

మరొక్కమాటలో చెప్పాలంటే ఫార్మా ఇండస్ట్రీలో ఇదొక హాట్ కేక్. అందుకే ఈ చేపకు మార్కెట్లో మంచి డిమాండ్. వ్యాపారులు దీన్ని దక్కించుకునేందుకు పోటీ పడతారు.శస్త్ర చికిత్స తర్వాత డాక్టర్లు కుట్లు వేసే దారాన్ని వీటి నుంచే తయారు చేస్తారు. చేప పొట్టభాగం నుంచి తయారుచేసే ఈ దారం సమయం గడిచే కొద్దీ శరీరంలో విలీనమవుతుంది.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం

- ఎస్.కోట నియోజకరవ్గ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఎస్.కోట నియోజకరవ్గ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారి ఆరోపిం చారు. శృంగవర పుకోట గాంధీనగర్‌లో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, టీడీపీ నాయకులు జీ.ఎస్ నాయుడు, రెడ్డి వెంకన్న, కొణదం మల్లేశ్వరరావు, వాకాడ బాలు, బీజేపీ, జనసేన నాయకు లు పాల్గొన్నారు.

ఫశృంగ´వరపుకోట రూరల్: మండలంలోని ధర్మవరంలో మాజీ సర్పంచ్ వైసీపీ నేత గొర్లె దేముడు ఆధ్వర్యంలో 50 ఎరుకుల, 50 యాత కుటుంబాలు వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి.

ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి లలితకుమారి, సుధారాజు,గొంప కృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాలు వైసీపీని బంగాళాఖాతంలో తోసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

కార్యక్ర మం లో సర్పంచ్ గాలి సన్యాసయ్య, జీఎస్ నాయుడు,రెడ్డి వెంకన్న, రాయరవపు చంద్ర శేఖర్, జుత్తాడ రామసత్యం, న్యాయవాది మండా కామేశ్వరరావు పాల్గొన్నారు. ఫవేపా డ:వేపాడకు చెందిన వైసీపీ నాయకుడు భోజంకి లక్ష్మ ణరావు శుక్రవారం రాత్రి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల్ల బుచ్చి అప్పల రాంప్రసాదు సమ క్షంలో టీడీపీలో చేరారు.

సింగరాయిలో శుక్రవారం రాత్రి జయహో బీసీ నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు నిరుజోగి దాలినాయుడు, రంభ శంకరరావు, సూరి దేముడు, నిరుజోగి బంగారు నాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి పాల్గొన్నారు

భవిష్యత్తు కోసం తమ ఆలోచనలను పంచుకున్న పూర్వ ఉద్యోగులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:ఏప్రిల్ 10, 2024న "పబ్లిక్ సెక్టార్ డే" సందర్భంగా ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (ఐఆర్ఈడిఏ) గత వారసత్వాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు భవిష్యత్తుకు మార్గాన్ని అందించేందుకురిటైర్డ్ ఉద్యోగులను ఒకచోట చేర్చి ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాజీ సీఎండీలు, డైరెక్టర్‌లతో పాటు పదవీ విరమణ పొందిన చాలామంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంస్థ భవిష్యత్తు పథం కోసం అవసరమైన విలువైన అంశాలను ఈ సందర్భంగా వారంతా పంచుకున్నారు.

అనుభవజ్ఞులు తమ అనుభవాలను వివరించడానికి మరియు ఐఆర్ఈడిఏ ప్రయాణాన్ని మరింత సుసంపన్నం చేయడానికి ఇన్‌పుట్‌లను అందించడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా ఉపయోగపడింది. మాజీ సిఎండీలు మరియు డైరెక్టర్లు ఐఆర్ఈడిఏ యొక్క వేగవంతమైన వృద్ధి పథాన్ని మెచ్చుకున్నారు మరియు వ్యాపార విజయాన్ని పెంపొందించడం మరియు పనిలో పనిగా పని చేసిన వారి శ్రేయస్సును నిర్ధారించడం పట్ల యాజమాన్యం యొక్క సమగ్ర విధానాన్ని ప్రశంసించారు.

ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత గురించి ఐఆర్ఈడిఏ సిఎండి శ్రీ ప్రదీప్ కుమార్ దాస్ మాట్లాడుతూ"ఈ సమావేశానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే ఇది మన విలువైన గత ఉద్యోగులు మరియు ఉన్నతమైన నహోద్యోగుల నహకారాన్ని గౌరవించడమే కాకుండా అందరిని కలుపుకొనిపోయే సంస్కృతిని పెంపొందించడానికి మన నిబద్ధతను చాటుతుంది. వారి అనుభవం మరియు ఆలోచనలు అమూల్యమైన ఆస్తులు. అవి పునరుత్పాదక ఇంధన అభివృద్ధి దిశగా మనల్ని ముందుకు నడుపుతాయి.మన వృద్ధి కథ కేవలం సంఖ్యలు మరియు విజయాల గురించి మాత్రమే కాదు ఇది మనకు పునాదిగా నిలిచిన వ్యక్తుల విజయం గురించి కూడా. మన పూర్వీకుల జ్ఞానం మరియు మార్గదర్శకత్వానికి కృతజ్ఞులం మరియు అదే శ్రేష్ఠత మరియు సహకారంతో ఐఆర్ఈడిఏని కొత్త శిఖరాలకు నడిపించడానికి మేము కృషిచేస్తున్నాము'' అని తెలిపారు.

ఈ వేడుకలో మరో ముఖ్యాంశం హాస్య కవి సమ్మేళనం. కార్యక్రమానికి హాజరైన వారికి ఇది వినోదాన్ని అందించడమే కాకుండా వేడుక వాతావరణాన్ని మరింత ఆహ్లాదపరిచింది. శ్రీమతి మనీషా శుక్లా, శ్రీ చిరాగ్ జైన్ మరియు శ్రీ సుందర్ కటారియా కవిత్వం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమం తన శ్రామికశక్తిలో సంఘం మరియు కొనసాగింపు భావాన్ని పెంపొందించడంలో ఐఆర్ఈడిఏ నిబద్ధతకు నిదర్శనం.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్) డాక్టర్ బిజయ్ కుమార్ మొహంతి, ఇండిపెండెంట్ డైరెక్టర్ శ్రీ రామ్ నిషాల్ నిషాద్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ అజయ్ కుమార్ సహాని మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. బ్రాంచ్ కార్యాలయాల్లోని ఐఆర్ఈడిఏ అధికారులు వర్చువల్ మోడ్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా తెస్తాం - షర్మిల

అమరావతి, ఏప్రిల్ 15:ఏపీకి ప్రత్యేక హోదా తెచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, సీఎం జగనన్న, మాజీ సీ ఎం చంద్రబాబు ఇద్దరూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం లో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఆధ్వర్యంలో న్యాయ యాత్ర నిర్వహించారు. వైఎస్ షర్మిలకు గజమాలతో సత్కరించి రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజన్న రాజ్యం కావాలంటే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ఖచ్చితంగా ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఇప్పించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రస్తుత ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇద్దరూ రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని ఇద్దరూ కూడా బీజేపీకి పొత్తులేనని , చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే జగన్ మోహన్ రెడ్డి రహస్యంగా పొత్తు పెట్టుకున్నారని, వీరిద్దరే తమపై కేసుల నుంచి తప్పించుకొని తిరగడానికి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారని షర్మిల ఆరోపించారు. .

అంతేకాకుండా వీరిద్దరతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, చెప్పిన హామీలు నెరవేర్చి ఉంటే చంద్రబాబు 2019 ఎన్నికల్లో ఎందుకు ఓడతాడని, 2019 ఎన్నికల తర్వాత జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలకు బటన్ నొక్కి మంచి చేస్తానని ప్రజలను నమ్మించారని షర్మిల విమర్శించారు.ఇచ్చేది మట్టి కుండ, ప్రజల నుంచి తీసుకునేది వెండికుండ అని ఎద్దేవా చేశారు . ఈ ప్రభుత్వంలో ప్రజల నడ్డి విరిచేలా నిత్యవసర సరుకులు నుంచి పెట్రోల్ డీజెల్, మద్యం వరకు రేట్లు అనూహ్యంగా పెంచి దోచుకొంటున్నారని ఆరోపించారు.తాము అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని పంటలకు గిట్టుబాటు ధరను తీసుకొస్తామని , చెరకు రైతులకు ఫ్యాక్టరీలను మళ్లీ తెరిపించి న్యాయం చేస్తామని మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు ఉండేలా చర్యలు తీసుకొని సిండికేట్ వ్యాపారాన్ని లేకుండా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరఫున గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దెయ్యాల రమేష్ బాబు ను చూపించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.



పురుషజాతి అంతరిస్తుందా?

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మగవాళ్లు అంతరించి మొత్తం మహిళలే భూమ్మీద ఉంటారా? జపాన్ లోని ఓ దీవిలో అంతరించి పోతున్న కొన్ని ఎలుకల్ని శాస్త్రవేత్తలు పరిశోధించారు. సాధారణంగా ఎలుకలు అంతరించిపోయే పరిస్థితి ఉండదు. అవి చాలా త్వరగా తమ సంఖ్యను పెంచుకోగలుగుతాయి. అలాంటిది మగ ఎలుకలు అంతరించిపోతుండడానికి కారణమేమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టారు. వాటిలో ఎ క్రోమోజోములు లేవని తేలింది. అందుకనే ఆ దీవిలో మగ ఎలుకలు చాలా తక్కువగా, ఆడ ఎలుకలు ఎక్కువగా ఉన్నాయని తెలుసుకున్నారు. మనుషుల్లో కూడా ఈ పరిస్థితి వస్తుందని శాస్త్రవేత్తలు కొందరు భావిస్తున్నారు. సాధారణంగా మహిళల్లో లీలీ క్రోమోజోములు ఉంటాయి. మగవారిలో లీ ఎ క్రోమోజోములు ఉంటాయి. మగవారి నుంచి లీ క్రోమోజోము, ఆడవారి లీ క్రోమోజోముతో కలిస్తే ఆడపిల్ల పుడుతుంది. అదే మగవారి నుంచి ఎ క్రోమోజోము, ఆడవారి లీ క్రోమోజోముతో కలిస్తే మగపిల్లవాడు పుడతాడు.

అయితే మగవారిలో ఆ ఎ క్రోమోజోము ఉండదనీ, మగపిల్లలు పుట్టే అవకాశం పోయి, మగజాతి అంతరిస్తుందని అంచనా వేస్తున్నారు. జపాన్ లోని అమామీ ఒషిమా దీవిలో ఈ పరిస్థితి కనిపించింది. ఎ క్రోమోజోము మాయమవడంతోపాటు ఆడ ఎలుకల్లో స్వయం పునరుత్పత్తి కనిపించింది. అందువల్ల మగ ఎలుకలతో పనిలేకుండా ఆడ ఎలుకలు స్వయంగా సంతానాన్ని పెంచ గలుగుతున్నాయి. దీనికి ప్రత్యేక జన్యువు కారణం అంటున్నారు. జూనిజీబ జర్నల్‌లో ప్రచురించిన ఓ నివేదిక ప్రకారం ఎ క్రోమోజోము లేనంత మాత్రాన మగజాతి అంతం కాదని, మనుషుల విషయంలో మగవాళ్లను నిర్ధారించేది ఎ క్రోమోజోము ఒక్కటే కాదని అంటున్నారు. అయినప్పటికీ మగవాళ్లలో కూడా ఎ క్రోమోజోమ్ తగ్గుతోందని , అది పూర్తిగా ఎప్పటికి మాయమౌతుందో, అప్పుడు ఏమవుతుందో చెప్పలేమని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇటీవల కాలంలో చాలా మంది పురుషుల్లో స్పర్మ్ కౌంట్, స్పర్మ్ నాణ్యత తక్కువగా ఉంటోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఆధునిక జీవనశైలియే కారణమని చెబుతున్నారు. దూమపానం, మద్యపానం, ఊబకాయం, శరీరం బరువు పెరగడం, వృషణాలు వేడెక్కడం, డ్రగ్స్ ఉపయోగించడం, ఒత్తిడి, ఆందోళనలు పెరగడం ఇవన్నీ స్పర్మ్ కౌంట్ తగ్గడానికి దారి తీస్తున్నాయి. తక్కువ స్పెర్మ్ కౌంట్ అంటే ఉద్వేగం సమయంలో స్ఖలనం చేసే వీర్యం సాధారణం కంటే తక్కువ స్పెర్మ్‌ను కలిగి ఉంటుంది. ఒక మిల్లీ లీటర్ వీర్యంలో 15 మిలియన్ కంటే తక్కువ స్పెర్మ్ ఉంటే దానిని సాధారణం కంటే తక్కువ స్పెర్మ్ కౌంట్‌గా పరిగణిస్తారు. తక్కువ స్పెర్మ్ కౌంట్ కలిగి ఉండటం వల్ల వారి భాగస్వామిలో అండం ఫలదీకరణం చెందదు. కాబట్టి పిండం తయారవ్వదు. అయినప్పటికీ తక్కువ స్పెర్మ్ కౌంట్ ఉన్న చాలా మంది పురుషులు ఇప్పటికీ సంతానవంతులవుతున్నారు. అనేక ఆధునిక చికిత్స విధానాలు అందుబాటు లోకి రావడం కొంతవరకు ఈ సమస్య పరిష్కారమవుతోంది. స్పెర్మ్ కౌంట్ పెంచే ఆహారాలు జింక్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం అవసరం. బార్లీ, రెడ్ మీట్, బీన్స్ మొదలైనవాటిలో జింక్ అధికంగా ఉంటుంది. స్పెర్మ్ అభివృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. మగవారికి రోజుకు 15 ఎంజి వరకు జింక్ అవసరమవుతుంది. అరటిపండులో విటమిన్ ఎ. బి1, సి పుష్కలంగా ఉంటాయి. స్పెర్మ్ ఉత్పత్తికి ఇవి సహాయ పడతాయి. దానిమ్మ ఎక్కువగా తినడం వల్ల హెమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అదనంగా స్పెర్మ్ ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే క్యారెట్ తీసుకున్నా స్పెర్మ్ పెరుగుతుంది. గుమ్మడి కాయ గింజలను రోజూ తినడం వల్ల శరీరంలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సరఫరా పెరుగుతుంది. పురుషుల జననేంద్రియాల్లో రక్త ప్రసరణ పెంచుతుంది. అలాగే స్పెర్మ్ ఉత్పత్తి పెంచుతుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ అనే పదార్థం స్పెర్మ్ ఉత్పత్తిని పెంచుతుంది. స్పెర్మ్ నాణ్యత కూడా పెరుగుతుంది. వెల్లుల్లి , పాలకూర, గుడ్లు స్పెర్మ్ ఉత్పత్తిని, నాణ్యతను పెంచుతాయి.

రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను చెక్ చేసిన ఎన్నికల అధికారులు

నీల్ గిరీస్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వెళుతున్న హెలికాప్టర్ ను ఎన్నికల అధికారులు సోమవారం చెక్ చేశారు. ఇక్కడ దిగిన హెలికాప్టర్ ను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారని పోలీసులు తెలిపారు.రాహుల్ గాంధీ తన పార్లమెంటరీ నియోజకవర్గం అయిన కేరళలోని వాయ్ నాడ్ కు వెళుతున్నప్పుడు ఇలా జరిగింది. అక్కడ ఆయన ఎన్నిక ప్రచారం, పబ్లిక్ మీటింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళుతున్నప్పుడు ఇలా జరిగింది. రాహుల్ గాంధీ వాయనాడ్ నుంచి ఏప్రిల్ 26న లోక్ సభ స్థానానికి పోటీపడుతున్నారు.

విద్యా వ్యవస్థ లోపాలకి ఎవరు భాధ్యులు?

-జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి కుమారి యామినీ లక్ష్మి

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్రం లో పూర్తిగా విద్యా వ్యవస్థ విఫలమైందని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి కుమారి యామినీ లక్ష్మి విమర్శించారు. ఎంతో మంది హైదరాబాద్ సిటీ కి వచ్చి మంచిగా చదివి ఉద్యోగాలు సంపాందించాలని ఎంతో ఆశగా వస్తుంటా రు.. కానీ ఈ తెలంగాణ రాష్ట్రం లో విద్యా వ్యవస్థ ఎంతో అవస్థలు పాలు చేస్తుంది విద్యార్థులని.. గత ప్రభుత్వం లోపాలకి ఎంతో మంది విద్యార్థులు బలి అయ్యారని పెర్కొన్నారు. కొంత మంది ఆత్మ హత్యలు చేసుకుని చనిపోయారు.. వీళ్ళకి, విద్యార్థుల కుటుంబా లకి ఎవరు న్యాయం చేసారు అని కుమారి యామినీ లక్ష్మి ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న ః. ఇఆ.. పరీక్షల పరిస్థితులు దుస్థితి లో ఉన్నాయని.. దానికి నిదర్శనం ప్రముఖ దుర్గా భాయ్ దేశ్ ముఖ్ కాలేజీ స్టాఫ్ నిర్లక్ష్యం వల్ల ః. ఇఆ విద్యార్థుల హాల్ టికెట్స్ లో జాప్యం, అవకతవకలు.. ఇవన్నీ పరీక్ష రాయ పోతున్న విద్యార్థులకి ఆందోళన కలిగించే అంశాలు.. అసలు ప్రతీ సారి పబ్లిక్ సర్వీస్ ఎగ్జామ్స్ లో అవకత వకలు.. స్కూల్స్, కాలేజెస్ నిర్లక్ష్య ధోరణి.. ఎందుకు? ఎప్పుడు సరి చేసు కుంటారు? ఎప్పుడు మంచి ఉన్నత విద్య నీ అందిస్తారు అని గత ప్రభుత్వాల పని తీరుని ఖండించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసారు.

జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండించిన రోసిరెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 15: (నేటినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, జన హృదయ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విజయవాడలో జరిగిన దాడిని తెలంగాణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం. 2024 ఎన్నికల రణరంగంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదురుకోలేకనే ఇలాంటి దుర్మార్గపు చర్యలకు ప్రతిపక్ష కూటమి ఇలాంటి దారుణమైన దాడులకు పాల్పడటం హేయమైన చర్య దీనికి ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలి. కొన్ని లక్షల మంది ప్రజల ఆశీర్వాదం ఉన్నది కాబట్టే వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన నిందితులు ఎవరైనా సరే త్వరలో పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ వైఎస్ఆర్సిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోసిరెడ్డి పోలీసు అధికారులను కోరారు.

సంవత్సరాంతానికి బంగారం ధర రూ. 82 వేల మార్కును దాటే అవకాశం

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నగరంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ బంగారం ధర పెరుగుతోంది. మధ్య ప్రాచ్యంలో జియోపొలిటికల్ టెన్షన్ కారణంగా గత కొన్ని వారాలుగా బంగారం ధర పెరుగుతూ పోతోంది. ప్రస్తుతం నగరంలో బంగారం ధర 10 గ్రాముల 22 క్యారట్లు రూ. 67050గాను, 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 73150 గాను ట్రేడవుతోంది.గోల్డ్ మన్ సాక్స్ అంచనా నిజమైతే, సంవత్సరాంతానికి హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ ల బంగారం ధర రూ. 75 వేలు, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 82 వేల మార్కును దాటే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. కాంగ్రెస్ లో చేరిన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ నేత

మెదక్, ఏప్రిల్ 15:మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమానంతరావు, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో మదన్ రెడ్డి, గజ్వేల్ నేత ఎలక్షన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి, ఎలక్షన్ రెడ్డిలకు కండువా కప్పిన ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి..

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గులాబీ పార్టీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత సన్నిహితుడైన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత చిలుముల మదన్ రెడ్డి ఆ పార్టీని వీడారు. సోమవారం భారీ అనుచర గణంతో కలిసి మదన్ రెడ్డి గాంధీభవన్ కు చేరుకున్నారు. గాంధీభవన్ వెలుపల నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి కండువా కప్పి మదన్ రెడ్డిని, ఎలక్షన్ రెడ్డిలను పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ ఎంపీ ఎన్నికల వేళ మెదక్ పార్లమెంటు పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని విధంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఐదు పర్యాయాలు నర్సాపూర్ శాసనసభ్యులుగా ఎన్నికైన మదన్ రెడ్డికి మెదక్ జిల్లాలో పట్టున్న లీడర్ గా పేరుంది. ఈ పార్లమెంటు ఎన్నికల వేళ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తరపున నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 2వేల మంది నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, నర్సాపూర్ నియోజకవర్గ సీనియర్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు..

దూలవల్లిలోని సీతారామ చంద్రస్వామి, విశాలాక్షి విశ్వేశ్వర ఆలయాన్ని మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సందర్శించారు. దూలఎల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర దేవస్థానాన్ని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధుతో పూజారులు శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామివారి ఆశీషులతో అందరూ బాగుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ టి.చంద్రపాల్, కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, రాజేష్, రుద్రారం మాజీ సర్పంచ్, గణేష్ గడ్డ టెంపుల్ చైర్మన్ కుర్మ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా హోమియోపతికి గుర్తింపు, ప్రచారం కల్పించేందుకు అంతర్జాతీయ సహకారం కోసం పిలుపు ఇచ్చిన హోమియోపతి సదస్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:ప్రపంచవ్యాప్తంగా హోమియోపతికి గుర్తింపు, ప్రచారం కల్పించేందుకు అంతర్జాతీయ సహకారం కోసం హోమియోపతి సదస్సు పిలుపు ఇచ్చింది. రెండు రోజుల పాటు జరిగిన సదస్సు ఈరోజు ఢిల్లీలో ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, హోమియోపతి, ఆయుష్ రంగంలో ఏడుగురు పద్మ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. . హోమియోపతి సదస్సులో వైద్యులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలు, విద్యార్థులు, అధ్యాపకులతో సహా దాదాపు 6,000 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. హోమియో పతి రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై అర్థవంతమైన పరస్పర చర్చలు జరిపారు. "పరిశోధనను సాధికారత కల్పించడం , నైపుణ్యాన్ని పెంపొందించడం" ఇతివృత్తంతో జరిగిన సదస్సులో హోమియోపతి రంగంలో పరిశోధన, క్లినికల్ ప్రాక్టీస్, మార్కెట్ అంశాలపై చర్చలు జరిగాయి.

సదస్సులో రెండవ రోజున నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి ఛైర్‌పర్సన్ డాక్టర్ అనిల్ ఖురానా పాల్గొన్నారు. హోమియోపతి ప్రాధాన్యత, భారతదేశంలో హోమియోపతి అభివృద్ధికి జరుగుతున్న చర్యలను ఆయన వివరించారు. హోమియోపతి వృద్ధికి సంబంధించిన వైద్యపరమైన అనుభవాలను పంచుకోవడానికి, విధానపరమైన సమస్యలు సదస్సులో చర్చకు వచ్చాయని ఆయన తెలిపారు. హోమియోపతి వైద్య రంగానికి ప్రోత్సాహం అందిస్తున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో హోమియోపతి అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిన ప్రభుత్వం హోమియోపతి వైద్య విధానంలో ప్రపంచంలో మొదటి స్థానంలో నిలబెట్టిందని డాక్టర్ అనిల్ ఖురానా వివరించారు. ప్రజలకు మరింత ప్రయోజనం కలిగించడానికి హోమియోపతి రంగంలో సాక్ష్యం-ఆధారిత పరిశోధన కార్యక్రమాలు జరగాలని ఆయన సూచించారు.

సదస్సులో భాగంగా నిర్వహించిన చర్చల్లో పాల్గొన్న ప్రఖ్యాత హోమియోపతి వైద్యులు హోమియోపతి వైద్యంతో పరిష్కరించిన క్లిష్టమైన కేసుల అనుభవాలను పంచుకున్నారు. జంతువులకు సోకిన వ్యాధులను హోమియోపతి వైద్యం ఉపయోగించి సాధించిన సానుకూల ఫలితాలను పశు వైద్యులు వివరించారు. పరిశోధకులు, శాస్త్రవేత్తలు తాము చేపట్టిన కీలక పరిశోధన కార్యకలాపాల ఫలితాలు వివరించారు. అనువాద పరిశోధనలు, విద్యారంగంలో సంస్కరణలు, హోమియోపతిలో ప్రపంచ దృక్పథాలు, హోమియోపతి మందుల నాణ్యత హోమీ, పరిశోధనలపై చర్చలు జరిగాయి. నిపుణులు, పరిశోధకులు, పరిశ్రమ ప్రతినిధులు, వృత్తిపరమైన సంఘాలు, ఇతర సంబంధిత వర్గాల ప్రతినిధుల మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయి. అనుభవాలు, సవాళ్లను వివరించిన నిపుణులు సవాళ్లను అధిగమించడానికి చేసిన ప్రయత్నాలను వివరించారు. ఈ రంగాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి, అమలు చేయాల్సిన వ్యూహాత్మక విధానాలపై సదస్సు సిఫార్సులు అందించింది.

కార్యక్రమంలో పాల్గొన్న అంతరాష్ట్రీయ నిపుణులు హోమియోపతి పరిశోధన, అభ్యాస రంగంలో తమ అనుభవాలనువివరించారు. . క్లినికల్ పరిశోధన ఫలితాలను కౌన్సిల్ శాస్త్రవేత్తలు వివరించారు. తాము సాధించిన విజయాలను వైద్యులు సదస్సులో పాల్గొన్న ప్రతినిధులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకుఎస్ టీ ఎస్ హెచ్/ ఎండీ స్కాలర్‌షిప్‌లను కూడా ప్రదానం చేశారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు హోమియోపతి వైద్య రంగం అభివృద్ధికి చేపట్టాల్సిన కీలక అంశాలు, చర్యలను వివరించారు. హోమియోపతిక్ సెక్షనల్ కమిటీ ఛైర్‌పర్సన్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మాజీ డిజీ డాక్టర్ రాజ్ కే మంచిదా సదస్సు జరిగిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. నియంత్రణ , ప్రమాణాలు, ఎగుమతులు, ప్రభుత్వ సహకారం లాంటి కీలక అంశాలు సదస్సులో చర్చకు వచ్చాయన్నారు. హోమియోపతిక్ పాఠశాలలు , ఆనువత్రులకు ప్రమాణాలు నిర్ణయించడం, గుర్తింపు పొందడం ద్వారా నాణ్యమైన సేవలు అందించడం, హోమియోపతి ఔషధ ఉత్పత్తుల నాణ్యత ,అధిక-నాణ్యత ముడి పదార్థాల గుర్తింపు, అదనపు నాణ్యత ప్రమాణాలు అమలు చేయడం, హోమియోపతిలో ఆవిష్కరణలు లాంటి అంశాలు కూడా సదస్సులో ప్రముఖంగా చర్చకు వచ్చాయి.

హోమియోపతి రంగం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు హామీ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి సమర్థత గుర్తించడానికి ఆవోదాన్ని పెంపొందించడానికి నిరంతర పరిశోధన, నాణ్యమైన విద్య, అంతర్జాతీయ సహకారం అవసరమని సదస్సులో పాల్గొన్న ప్రముఖులు స్పష్టం చేశారు. హోమియోపతి రంగం సాధించిన పురోగతి సదస్సు ద్వారా వెల్లడయింది. ఆరోగ్య సంరక్షణలో కీలకమైన భాగంగా హోమియోపతిని ప్రోత్సహించేందుకు భవిష్యత్ ప్రయత్నాలకు రంగం సిద్ధమైంది. ప్రముఖ కళాకారులు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమంతో సదస్సు ముగిసింది.

వేసవి కాలంలో సాధారణ స్థాయిని మించి నమోదుకాగల గరిష్ఠ ఉష్ణోగ్రతల గురించి ప్రధానికి వివరించిన ఉన్నతాధికారులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:దేశవ్యాప్తంగా వడగాడ్పుల ముప్పు ఎదురుకానున్న నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ తన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధతను సమీక్షించారు.

ఈ సందర్భంగా 2024 ఏప్రిల్ నుంచి జూన్ మాసం దాకా వేసవి ఉష్ణోగ్రతలపై అంచనాలతోపాటు వడగాడ్పుల సమయంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత సాధారణ స్థాయికన్నా గరిష్ఠంగా నమోదుకాగల అవకాశం గురించి ఉన్నతాధికారులు ప్రధానమంత్రికి సమగ్ర వివరణ ఇచ్చారు. ముఖ్యంగా మధ్య భారతం, పశ్చిమ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఈ ప్రభావం అత్యధికంగా ఉంటుందని వారు తెలిపారు.

ఈ సమావేశంలో భాగంగా దేశవ్యాప్త ఆరోగ్య రంగ సన్నద్ధతపైనా ప్రధానమంత్రి సమీక్షించారు. ప్రత్యేకించి వేసవిలో అత్యవసరమైన మందులు, సరాలద్వారా ఇచ్చే ద్రవౌషధాలు, ఐన్ ప్యాక్‌లు, 'ఒఆర్ఎస్'సహా తాగునీటిపరంగానూ సంసిద్ధతపై ఆయన ఆరాతీశారు.

టెలివిజన్, రేడియో, సామాజిక మాధ్యమాలు వగైరా వేదికలన్నిటినీ సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని ఆదేశించారు. ముఖ్యంగా సకాలంలో అత్యవసర సమాచారం చేరవేత అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ మేరకు అవగాహన కల్పన సరంజామాను ప్రత్యేకించి ప్రాంతీయ భాషలలోకి అనువాదం ద్వారా విస్తృత వ్యాప్తికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశంలో ఒకవైపు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయని, మరోవైపు 2024 వేసవి సాధారణంకన్నా గరిష్ఠ ప్రభావం చూపనుందని అంచనాలు పేర్కొంటున్నట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, 'ఎన్‌డిఎంఎ' ఎప్పటికప్పుడు జారీచేసే సలహాలు, సూచనలను ప్రాంతీయ భాషల్లోకి అనువదించి, ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వ సంపూర్ణ సన్నద్ధత విధానాన్ని తప్పక అనుసరించాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయుల్లోని అన్ని మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు సంపూర్ణ సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అలాగే ఆస్పత్రుల్లో తగిన సన్నద్ధతతో పాటు అవగాహన కల్పన కార్యక్రమాలు కూడా చేపట్టాల్సి ఉందని ప్రధాని నొక్కిచెప్పారు. అంతేకాకుండా అడవులలో రేగే కార్చిచ్చు ముప్పును త్వరితగతిన గుర్తించి తక్షణం మంటలు ఆర్పాల్సిన అవశ్యకతను ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శితోపాటు హోంశాఖ కార్యదర్శి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, భారత వాతావరణ విభాగం (ఐఎండి), జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎంఎ) అధికారులు కూడా పాల్గొన్నారు.

పీఎస్‌లో ఏసీబీ దాడులు- లంచంతో పట్టుబడిన ఎస్ఐ రాజ్యలక్ష్మి

ఆదిలాబాద్, ఏప్రిల్ 15:కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో రూ. 25వేలు లంచం తీసుకుంటూ మహిళా ఎస్సై రాజ్యలక్ష్మి ఏసీబీ వలలో చిక్కడం కలకలం రేపింది. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడా గ్రామం వద్ద మార్చ్ 31న మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ వస్తున్న కారు, మోటార్ సైకిళ్లు ఢీకొన్నాయి.

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ గ్రామానికి చెందిన యాహియా ఖాన్ పైన కేసు నమోదు కాగా, ఆయన కారుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి, ఆయన వాహనం రిలీజ్ చేయడానికి ఎస్సై రాజ్యలక్ష్మి రూ. 40వేలు డిమాండ్ చేశారని, పోలీస్ స్టేషన్ లో సదరు బాధితుడు సోమవారం రూ. 25 వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్సై రాజ్యలక్ష్మిని కరీంనగర్ స్పెషల్ కోర్టుకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు.

సామాజిక ఆర్థిక స్వాతంత్ర్యం ఎక్కడ

-సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్

నాందేడ్ (మహారాష్ట్ర) ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మనదేశానికి రాజకీయ స్వతంత్రం పేరుకే మారింది అని సీపీఐ(యం ఎల్) సీపీ పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పురస్కరించుకొని జరిగినా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని. దీన్ని విప్లవ సమున్తలు,అభ్యుదయ వాదులు, క్రియాశీల వదులు,వామపక్షాలు అంబేద్కర్ వదులు ఐక్య ఉద్యమాలతో ఆద్దుకోవాలన్నారు బ్రాహ్మణీయ,మతతత్వ బీజేపీ ని తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. పాసిస్ట్ విధానాలను వంట పట్టించుకోని దేశంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్నది అన్నారు. ఎన్నికలు కూడా విభిన్నంగా జరుగుతున్నాయని.గత పార్ల మెంట్ సమావేశాల్లో146 మంది సభ్యులను సస్పెండ్ చేసి అనేక వారి అనుకూల చెట్ట లను అమలు చేసుకున్నారు అని, ఉపా లాంటి చట్టాలను తీసుకొచ్చారని,రాజకీయ కక్షతో అరెస్టు అయిన వాళ్ళలో 95 శాతం మందికి బెయిల్ రాదని,రాజద్రోహం,నక్సలైట్స్,అర్బన్ నక్సలైట్స్ ల పేర్లు మీద పౌర హక్కుల కార్యకర్తలను జైలో వేస్తున్నారు రైతులకు వ్యేతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్లా వ్యతిరేక ఉద్యమాలు ఎమర్జెన్సీ ని తలపించింది ,మోడీ సర్కారుకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు ,రాష్ట్రాల

హక్కుల మీద. దడిచేయడము ,రాష్ట్రాలకు రావాల్సిన నిధులు రాకుండా చేయడం బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం బీజేపీ దళారి రాజకీయాలకు అనుకూలంగా సీబీఐ, ఈ డీ లాంటి రాజ్యాంగ సముస్తలను ప్రయోగించి.ఈ తరహాలోనే ఢిల్లి సిఎం ని. జార్ఖండ్ సిఎం ని జైల్లో పెట్టారు. ఎలక్ట్రో బండ్ల ని చెట్టం చేసి 8 వేల కోట్లు పార్టీ పండ్ గా జమ చేసుకున్నది.ఒకే దేశం,ఒకే ఎన్నిక,ఒకే జీవన విధానం లాంటి అధ్యేక్ష తరహా పాలన తీసుకురావటానికి ఖీూా, బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది, 370 ఆర్టికల్ రద్దు చేయడం , సి ఏ ఏ ని అమలు చేయడం, అదువులు,గిరిజన బూములను కార్పొరేట్ ,బడ పెట్టుబడి దర్లకు కట్టబెట్టడం ,మైనార్టీ,దళితుల మీద దాడి చేయడం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఈ సార్వతిక బీజేపీ ప

రెక్క ఆడితే గాని డొక్కా ఆడని చేనేత కుటుంబాల పరిస్థితి

-కుర్ని (నేసే) కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కుర్ని (నేసే) నాలుగు లక్షల 50 వేల జనాభా ఉన్నటువంటి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్ చేసారు. ఖైరతాబాద్ లోని తెలంగాణ కుర్ని (నేసే) వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో కుర్ని రాష్ట్ర కుల అధ్యక్షులు పీజికే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కుర్ని (నేసే) ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తట్టే మహేష్ మాట్లాడుతూకార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే చేనేత కుటుంబాలు బాగుపడతాయి అని అన్నారు. అందరి గౌరవాన్ని కాపాడే చేనేత వస్త్రం ఎంత విలువైనదో మనం రోజు ధరించే దుస్తులు కనపడుతుంది అలాంటి బట్టలు తయారు చేసే నేతన్నకు ఎందుకు గౌరవం ఇవ్వడం లేదు ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చేనేత కుటుంబాలకు 45 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలా అలాగే చేనేత భీమా కూడా5,00,000 ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పాల్గొన్న వారిలో డాన్ వీరన్న, డాక్టర్ పి జి కే వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ ఆంజనేయులు రియల్ ఎస్టేట్ గడిగే సిద్ధి రామప్ప, కేకే యాల్ల ప్ప మై లే రమేష్ వైన్ డింగ్నా నా గరాజ్ కనికే చిట్టి ఆంజనేయులు, కౌన్సిలర్ సరళ పావని వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు కాకి ఎల్లప్ప మైలే రమేష్ మైలే నాగరాజ్ మాచర్ల సర్పంచ్ పీజీ సిద్ధి రామప్ప, మాదుగుండు కామేష్, కనికే రానా , కాకే జగన్నాథం, గడిగ వెంకటేష్, రవి, , గట్టు, గొర్లఖాన్దొడ్డి, ఎక్లాస్పూర్ మరియు రాజోలి రాష్ట్రస్థాయి నుండి వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆనందాశ్రమమును సుందర వందనముగా తీర్చిదిద్దుతా

-బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

వికారాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వికారాబాద్ జిల్లా, ఎన్నేవల్లి గ్రామంలో ఆనంద ఆశ్రమంలో 21వ గురువు అయిన విజయమాంబ గారి గురు భక్తి మార్గంలో ఉన్న భక్తులు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను పాపరాజు, గంగరాజు గారి 37వ ఆరాధన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో హాజరైన కోవూరి జ్యోతి, న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ దంపతులను మర్యాదపూర్వకంగా శాలువాలతో విజయమాంబ గురు భక్తి మార్గంలో ఉన్న భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విజయమాంబ గురుభక్తి మార్గంలో ఉన్న భక్తుల అందరి ఆశీర్వాదంతో తనను విజయపతంలో ముందుకు నడిపిస్తున్నందుకు వికారాబాద్ జిల్లా పాపారాజు, గంగరాజు ఆనందాశ్రమము భక్త మహాశయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అందరి ఆశీర్వాదం, బుద్ధి, బలం తోడైతే ఆనందాశ్రమమును సుందర వందనముగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ సందర్భంలో అక్కడికి విచ్చేసిన భక్త మహాశయులందరూ సత్యనారాయణ గౌడ్ ను అభినందించి , ఆశీర్వదించి కృతజ్ఞతా భావం తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆనందాశ్రమం కార్యక్రమాలను నిర్వహించిన అంజన్న గారు, కరాటే మాస్టర్ అశోక్ గారు, శ్రీశైలం గౌడ్ స్వామి గారు, మరియు ఆనందాశ్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవినాష్ రెడ్డికి మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలి

-కోర్ట్ ను కోరిన పిటిషనర్ తరుపు న్యాయవాది

-వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును మరోసారి రిజర్వ్

కడప ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో న్యాయస్థానం తీర్పుని రిజర్వ్ చేసింది. అవినాష్ రెడ్డికి మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అవినాష్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించుకుని అబద్ధపు సాక్ష్యం చెప్పాల్సిందిగా తనని వేధిస్తున్నారంటూ దస్తగిరి సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికి తన కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడులు చేస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. ఆయన పిటిషన్‌పై ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ తక్షణమే రద్దు చేయాలని పిటిషనర్ తరుపు న్యాయవాది కోరారు. అవినాష్ రెడ్డి తన అన్న జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని సాక్షులను బెదిరిస్తున్నారని న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. అవినాష్ రెడ్డి బెయిల్ తక్షణమే రద్దు చేయకపోతే బాధితులకు న్యాయం జరగదని కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. ఈ కేసులో ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, జైలు అధికారులు, కుమ్మక్కై సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారని న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ చెప్పారు. అవినాష్ రెడ్డి బెయిల్ తక్షణమే రద్దు చేయకపోతే విచారణ సరిగ్గా జరగదని సీబీఐ తరుపు న్యాయవాది వివరించారు.

అవినాష్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసిన దగ్గర నుంచి ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేశాడనటానికి తగిన ఆధారాలున్నాయని సీబీఐ పేర్కొంది. తక్షణమే బెయిల్ రద్దు చేయాల్సిందిగా న్యాయస్థానాన్ని సీబీఐ కోరింది. అవినాష్ బెయిల్‌పై ఉండటానికి వీలులేదని కోర్టుకు సునీత తరుపు న్యాయవాది తెలిపారు. అందరి వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును మరోసారి రిజర్వ్ చేసింది.

బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కంపెనీలో పని చేసే కార్మికులుగానే గుర్తించారు

-మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ చేరిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కంపెనీలో పని చేసే కార్మికులుగానే గుర్తించారని, పార్ట్‌నర్స్ అనే ఫీలింగ్ ఎప్పుడు కలగలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎప్పుడు ఓనర్ షిప్ రాకపోవడంతో మనసు పెట్టి పెట్టి పని చేయడం కష్టమైందన్నారు. తమ అభిప్రాయాలను కేసీఆర్ ఎప్పుడు లైట్ తీసుకునేవారని, ఆయనకు ఎం తెలుసునని అడిగారు. కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీని వీడిన సందర్భంగా ఆయనపై ఆ పార్టీ నేతలు ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం విధితమే. రాజకీయాల్లో కెసిఆర్‌కు కడియం శ్రీహరి చేసిన నమ్మకం ద్రోహం ఎవరు చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

భారత రాజ్యాంగం పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సకల జన సేవా సంస్థలు జాతీయ అధ్యక్షులు జి ఎస్ కుమారస్వామి నిర్మాతగా వ్యవహరిస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర దర్శకత్వం వహిస్తున్న డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం పోస్టర్ ను రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ట్యాంక్ బండ మీద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట వివిధ ప్రజాసంఘాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. విశ్వరత్న ప్రపంచ మానవ హక్కుల పోరాట యోధుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రోజు రోజుకి మార్పు చేయటానికి పాలకవర్గాలు కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ కుట్రని ప్రజలందరూ తిప్పి కొట్టి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న స్వతంత్ర భారతావని రాజ్యాంగబద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధమైన పాలన పౌరులందరికీ అందించవలసిన బాధ్యత ప్రస్తుతం పాలకులందరి మీద ఉందన్నారు. అందుకోసం పౌరులందరినీ జాగ్రత్తపరిచి రాజ్యాంగమే సర్వజనుల సకల జీవన హక్కులను సంరక్షిస్తుంది కాబట్టి భారత రాజ్యాంగం షార్ట్ ఫిలింని పౌరులందరూ ఆదరించి మేధావులు సబండ వర్గాలు సకలజనులు దీవించే ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సి.భద్ర మాట్లాడుతూ.. ఈ దేశం మొత్తం రుణపడి ఉన్న ఏకైక నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు మరియు నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు వారి సతీమణి రమాబాయి అంబేద్కర్ లు మాత్రమేనని కొనియాడారు. ఈ దేశ ప్రజల నిజమైన ఆత్మగౌరవం, ఆత్మగౌరవ పత్రిక సకల జీవచరాలు సకల మానవులందరి హక్కుల కోసం ఉన్న ఏకైక గ్రంథం సర్వోన్నతమైన గ్రంథం భారత రాజ్యాంగం మాత్రమే అని ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారన్నారు. ఈ ఓటు హక్కుని పౌరులందరూ సక్రమంగా సరైన వ్యక్తులకు సరైన సందర్భంలో వినియోగించుకోవాలని తెలిపారు. భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని ఈ దేశ రాజ్యాంగాన్ని అందరూ చదువుకొని తెలుసుకొని రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ప్రతి పౌరుడు కూడా అంబేద్కర్ 133వ జన్మదిన సందర్భంగా ముందుకు సాగాలని ఐక్యంగా ముందుకు కదలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే బాబాసాహెబ్ జన్మదిన వేడుకలు 150 దేశాలలో అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో ఇద్దరి వ్యక్తుల విగ్రహాలు మాత్రమే అత్యధికంగా కలిగి ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు.

పదేళ్లలో తెలంగాణకు బీజేపీ చేసిందేమిటి? : హరీష్ రావు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15:ప్రజల కష్టాల గురించి రాస్తున్న ఇక్కడి కొడంగల్ జర్నలిస్టులకు బెదిరింపులు వస్తున్నాయన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నికల హామీల అమలుకు పోరాడాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలిపారు. ఓడినా, గెలిచినా మనం ప్రజల వైపే ఉంటాం.. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పంచ పథకాలను అమలు చేసింది.. మరి బీజేపీ చేసిందేమిటి.. అని ఆయన ప్రశ్నించారు.

కొడంగల్ కోస్గిలో నిర్వహించిన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచింది అని పేర్కొనింది. 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి 6 లక్షలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసింది.. చెప్పుకోదానికి పథకాలు లేవు కనుక చిత్రఎటాలు, అక్షింతలు, చీరలు పంచున్నారు అని హరీష్ రావు అన్నారు.

తెలంగాణకు మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, నవోదయ స్కూళ్లు ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొండి చేయి చూపింది అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు.. కరువు కాటకాలతో అల్లాడే ఈ ప్రాంతానికి కేసీఆర్ నీళ్లిచ్చిండు.. ఆరు నెలల్లో పూర్తి కావాల్సిన కరివేన ప్రాజెక్టును పూర్తి చేయకుండా రేవంత్ ప్రభుత్వం టెండర్లు రద్దు చేసింది అని ఆయన ఆరోపించారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు దాటినా అమలు చేయలేదు.. సీఎం నియోజకవర్గంలోనే 2 లక్షల రుణమాఫీ కాలేదు.. రైతులకిచ్చిన 15 వేల రైతు బంధు, వడ్లకు, మక్కలకు 500 బోనస్ ఇవ్వలేదు.. రైతులు చేసేదేం లేక 1700 రూపాయలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ రైతులకు ఇచ్చి మాట నిలబెట్టుకున్నాడు.. ఇవ్వని హామీలను కూడా అమలు చేసిండు.. 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా, రైతుబంధు ఇచ్చిండు అని హరీష్ రావు చెప్పుకొచ్చారు.

ఆసరా పింఛన్ 4 వేల రూపాయలు ఇస్తామని రేవంత్ అవ్వాతాతలను కూడా మోసం చేసిండు అని హరీష్ రావు చెప్పారు. నెలకు 2500 రూపాయలు ఇస్తామని మహిళలను మోసం చేసిండు.. కాంగ్రెస్ ఓట్లడగడానికి వస్తే నాలుగు నెలలకు కలిపి 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయాలన్నారు. నిరుద్యోగులకు 4 వేలు ఇస్తామని వాళ్లనూ మోసం చేసిండు రేవంత్.. అనలు ఆ హామీనే ఇవ్వలేదని డిప్యూటీ సీఎం అసెంబ్లీ సాక్షిగా చెప్పిండు.. కల్యాణ లక్ష్మీ కింద ఆడ పిల్లలకు తుల ం బంగారం ఇస్తామని అదీ ఎగ్గొట్టిం డు.. కేసీఆర్ కిట్లు బంద్ అయినవి, తిట్లు స్టార్ట్ అయినవి.. కొత్త పథకాలు లేవు.. కొత్త పథకాలు వస్తున్నాయ్ అని ఆయన ఆరోపణలు గుప్పించారు.

హామీలు అమలు చేయడం చేతకాక ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకుంటున్నారు.. రైతులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది.. హకీంపేట, ఎర్రంపల్లి లాంటి నాలుగు గ్రామాల రైతుల భూములను ఫార్మా కంపెనీ కోసం లాక్కుంటున్నారు.. పొల్యూషన్ కంపెనీ మాకొద్దని ప్రజలు అంటున్నారు.. మేం రైతులకు అండగా ఉండి పోరాడతాం.. కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకవాలి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు.

హైదరాబాద్ భాగ్యనగరిగా స్థిర పడాలి - విశాఖ శారదా పీఠాధిపతుల ఆకాంక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 15హైదరాబాద్ మహా నగరం చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి దేవాలయంలో విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతులకు ఆలయ నిర్వాహకులు శశికళ స్వాగతం పలికారు. పీఠాధిపతులు స్వయంగా భాగ్యలక్ష్మికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ కులాలకు అతీతంగా హిందూ సమాజం అంతా కలిసి ఈ దేవాలయాన్ని రక్షించుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు వలన ఈ రోజు భాగ్యలక్ష్మి ఆలయం మన కళ్ల ముందు కనబడుతోందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఇంతగా అభివృద్ధి చెందడానికిభాగ్యలక్ష్మి అనుగ్రహమే కారణమన్నారు. హిందూ సమాజం అంతా ఏకతాటిపైకి వచ్చి సనాతన ధర్మాన్ని, దేవాలయ వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు తాము పూర్తి సహాయ సహకారాలు అందించడానికి విశాఖ శ్రీ శారదా పీఠం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మను , కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామిని పీఠాధిపతులు దర్శించుకున్నారు.

పోస్ట్ కార్డుల ఉద్యమానికి రైతన్నలు శ్రీకారం..

మెదక్, ఏప్రిల్ 15:సిద్దిపేట నుంచి పోస్టు కార్డు ఉద్యమానికి రైతులు తెరలేపారు. ముఖ్యమంత్రి రేవంత్ కు పోస్టు కార్డుల ద్వారా రైతుల వినూత్న కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు. సిద్దిపేట నియోజకవర్గంలో సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్ లో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ లో, చిన్నకోడూర్ మండలం మార్కెట్ యార్డ్ లో రైతులు స్వచ్ఛందంగా సిఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సిఎం రేవంత్ కు పంపారు..

రైతులకు ఇచ్చిన హామీలు

వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ 500
రైతు భరోసా 10,000లకి బదులు 15000 రూపాయలు
రైతు కూలీలకు ఇస్తానన్న 12000
రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు
అందరికీ రైతు భీమా

వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ. 25000

వెంటనే అమలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు రాసి పంపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఎంపి ఎన్నికల్లో తమ ఓటుతో గుణపాఠం చెపుతాం అని హెచ్చరించారు. రైతులకు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు మద్దతు పలికారు.

ఎలుగు బంటి దాడి : ఒకరికి తీవ్ర గాయాలు

నిజామాబాద్, ఏప్రిల్ 15: ఎలుగుబంటి దాడిలో ఆదివారం రాత్రి సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య గౌడ్ తీవ్రంగా గాయపడ్డట్లు గ్రామస్థులు తెలిపారు.

గ్రామస్థులు అందించిన వివరాల ప్రకారం? మతి స్థిమితం సరిగ్గా లేని బాలయ్య గౌడ్ ఎక్కడెక్కడో తిరుగుతుంటాడని ఆయనకు భార్య, పిల్లలు ఎవ్వరూ లేనట్లు గ్రామస్థులు తెలిపారు. ఆదివారం రాత్రి కొండాపూర్ గ్రామానికి సమీపంలో గల ఉర చెరువు కట్టపై రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఆయనపై ఎలుగుబంటి దాడి చేసి గాయపరచినట్లు తెలిసింది.

ఎలుగుబంటి దాడి చేసిన సమయంలో బాలయ్య గౌడ్ అరుపులు, కేకలు వేయడంతో ఎలుగుబంటి అక్కడి నుంచి పరారైనట్లు తెలిసింది. భీంగల్, సిరికొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తునికాకు సేకరణ కోసం ప్రజలు తెల్లవారక ముందే తుంపల్లో, కొండాపూర్, పాకాల అడవులకు తరలి వెళుతున్నారు. ఇందులో భాగంగా గత రెండు రోజుల క్రితం భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన మరొకరు దారి తప్పి కొన్ని గంటల పాటు అడవిలో సంచరించినట్లు తెలిసింది.

సిరికొండ తుంపల్లి, కొండాపూర్ అడవుల్లో ఎలుగుబంటి సంచరిస్తున్నందున తునికాకు సేకరణకు అడవికి వెళుతున్న ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉంది.

రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం

యాదాద్రి భువనగిరి, రాష్ట్రంలో రైతులకు భరోసా, ప్రజలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిఅన్నారు. సోమవారం భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంటు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

రైతుల ధాన్యం కొనుగోలు(ఉతీజీతిని ఖబీతీఇష్ట్రజీబవ) కోసం క్వింటాళుకు రూ. 2,700 మద్దతు ధర ఇవ్వాల్సి ఉంటే.. రూ.2,100 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మిల్లర్లతో అధికార పార్టీ కుమ్మక్క అయిందని ఆరోపించారు. ప్రజలు కోరుకున్న మార్పు దిశగా మాత్రం ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



కీర్తి పురస్కార గ్రహీత కెప్టెన్ డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డికి ఘన సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 15:(నేటినిజం ప్రతినిధి):విశ్రాంత ప్రిన్సిపల్, జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, కాలమిన్న, పాఠ్యపుస్తక రచయిత కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డికి ప్రతిష్టాత్మక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ "కీర్తి పురస్కారం" వరించిన శుభ సందర్భంగా వరంగల్ ఎన్నారై రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు ఘనంగా సన్మానించి వారి బహుముఖీన సేవలను కొనియాడారు. ఎన్నారై తల్లితండ్రుల సంక్షేమానికి ఒక నరైన వేదిక కావాలని, వారి కష్టసుఖాల్లో తోడు నీడగా నిస్వార్థ హిత హస్తాలు అందించే స్వచ్ఛంద సంస్థలు రావలసి ఉందని వరంగల్ జిల్లా ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు నూకల అంజివర్ధన్ రెడ్డి, కొయగూర వెంకటరంగా రెడ్డి తదితరులు అన్నారు. ఈ రోజు స్థానిక మానేరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓ ప్రత్యేక ఎన్నారై రెడ్డి పేరెంట్స్ కార్యక్రమంలో ఇక్కడ ఎన్నారై తల్లితండ్రులు, విదేశాల్లో వివిధ కారణాలతో జీవన పోరాటం చేస్తున్న యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారాలు ఇవ్వడానికి స్థానికంగా ఎన్నారై పేరెంట్స్ సంఘంగా ఏర్పడాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు పేరెంట్స్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కడారు అనంతరెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, జి జనార్ధన్ రెడ్డి, ఈ బుచ్చి రెడ్డి, పి శ్రీహరి రెడ్డి, జి సత్యనారాయణ రెడ్డి, కడారు సునితా రెడ్డి, కె రాజెందర్ రెడ్డి, వి అంచనా రెడ్డి, డా ఏ లక్ష్మారెడ్డి, కోట లక్ష్మా రెడ్డి, డా ఎం ఎస్ రెడ్డిలతో పాటు పలువురు కరీంనగర్ ఎన్నారై పేరెంట్స్ పాల్గొన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగ ఉపాధులు, ఆకర్షణీయ వేతనాల వేటలో విదేశాల్లో తమ తమ కార్యక్రమాల్లో నిమగ్నమైన యువత పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎన్నారై పేరెంట్స్ అభిప్రాయ పడ్డారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడడంతో వారి తల్లితండ్రులు అక్కడ పలు సందర్భాల్లో సమస్యలు ఎదుర్కోవడం తరుచుగా జరుగుతున్నాయని, వాటిని పరిష్కరించడానికి వరంగల్‌లో ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ స్థాపించామని, ఇలాంటి సంఘం కరీంనగర్ లాంటి నగరంలో అత్యవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రవాసీ పేరెంట్స్ సంఘ బాధ్యులు నూకల అంజివర్ధన్ రెడ్డి, కొయగూర వెంకటరంగా రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, ఎ నర్సింహ్మా రెడ్డి, వై రమణారెడ్డి, కె సంపత్ రెడ్డి, పి రవిందర్ రెడ్డి, కె రఘుపతి రెడ్డి, ఎన్ ఉషా రెడ్డి, బి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొడి గంజాయి, చాక్లెట్లు స్వాధీనం

జగద్గిరిగుట్టలో నిందితుడి అరెస్టు

జగద్గిరిగుట్ట,ఏప్రిల్ 15: కిరాణా దుకాణం ముసుగులో సాగిస్తున్న గంజాయి దందా జగద్గిరిగుట్టలో బయటపడింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్ నివాసి మనోజ్‌కుమార్ అగర్వాల్ (54) కొంతకాలంగా జయశ్రీ ట్రేడర్స్ పేరుతో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశలో అతడు కోల్‌కతలో గంజాయి సరఫరా చేసే మోహన్‌తో చేతులు కలిపాడు. కిరాణా దుకాణంలోనే గంజాయి దాచి, పొడి గంజాయితో పాటు, గంజాయితో తయారైన చాక్లెట్లను కూడా విక్రయిస్తున్నాడు. కోల్‌కత నుంచి మోహన్ గంజాయిని హైదరాబాద్‌కు సరఫరా చేస్తుండగా.. కిరాణా షాపు ముసుగులో మనోజ్‌కుమార్ విక్రయిస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ, స్థానిక పోలీసులు ఆదివారం దుకాణంపై దాడి చేశాడు. రూ.1.66 లక్షల విలువైన నాలుగు కిలోల గంజాయి పొడి, 160 గంజాయితో తయారు చేసిన చాక్లెట్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మనోజ్ కుమార్ అగర్వాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మోహన్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

సాట్స్ సమ్మర్ క్యాంప్స్ షురూ

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమైనాయి. ప్రతి ఏడాది వేసవికాలంలో 45 రోజులపాటు వివిధ క్రీడాంశాలలో నిర్వహించి, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించే స్పోర్ట్స్ అథారిటీ ఈ సంవత్సరం కూడా ఘనంగా వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవి శిబిరాలు సోమవారం నాడు ప్రారంభమైనాయి. జంట నగరాలలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియాలలో సమ్మర్ క్యాంప్స్ కు మంచి స్పందన లభిస్తుంది. ఈ శిబిరాల్లో ప్రతిభ చూపించిన మెరికల్లాంటి క్రీడాకారులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేందుకు సాట్స్ చర్యలు తీసుకుంటుంది.ఇదిలా ఉండగా, ఈరోజు సైక్లింగ్ వేలోడ్రంలో జరిగిన వేసవి శిబిరాలను స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ (పే అండ్ ప్లే) శ్రీలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అడ్మినిస్ట్రేటర్ నందకిషోర్ గోకుల్, కోచులు సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే

-బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, పరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేడని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, నచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు.

జనాలలోంచే రాయి విసిరారు - సీపీ కాంతి రాణా

అమరావతి, ఏప్రిల్ 15:సీఎం జగన్ పై జరిగిన రాయి దాడి గురించిన విజయవాడ సీపీ కాంతి రాణా టాటా కీలక వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రికి తగిలిన దెబ్బలను బట్టి.. క్యాట్ బాల్ లేదా ఎయిర్ గన్ వాడి ఉంటారని అనుమానాలు వ్యక్తం కాగా.. అందుకే తమకు ఎలాంటి ఆధారాలు లభించలేదని.. ముఖ్యమంత్రిపై పడిన రాయి చేతితోనే విసిరారని సీపీ స్పష్టం చేశారు. సీఎంకు తగిలిన రాయి సైజు కూడా చేతిలో సరిపోయేంత సైజులోనే ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు.ఈ అంశంపై సోమవారం (ఏప్రిల్ 15) ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇప్పటికి ఘటన జరిగి 48 గంటలు అయ్యిందని.. ప్రాథమికంగా ఉన్న సమాచారం ప్రకారమే తాము ఈ వివరాలు చెబుతున్నామని అన్నారు. నిందితుడు దొరికితే దాడి వెనుక గల కుట్ర కోణం తెలుస్తుందని సీపీ చెప్పారు. అయితే, రాయిని చాలా బలంగా, వేగంగా విసిరారని.. అందుకే ఇద్దరికీ గాయం అయ్యిందని చెప్పారు."సీఎం జగన్ కు రాయి తగిలి, వెల్లంపల్లి శ్రీనివాస్ కి తగిలి.. రాయి అవతల పడింది. సున్నితమైన భాగాల మీద నేరుగా తగిలి ఉంటే ప్రాణాపాయంగా మారేది. వెల్లంపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 307 సెక్షన్ కింద కేసు పెట్టాం. కింద జనాల్లో నుంచే రాయి పైకి విసిరారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను నమ్మవద్దు" అని సీపీ కాంతి రాణా టాటా ప్రజలకు సూచించారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మార్నింగ్ వాక్ కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15: గద్వాల జిల్లా కేంద్రంలో పట్టణ వాసులతో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గద్వాల పట్టణ కేంద్రంలో మార్నింగ్ వాకర్స్ తో కలిసి మోడీ చేస్తున్న పలు అభివృద్ధి పనుల గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. అదేవిధంగా ఇందోర్ స్టేడియంలో , స్మృతి వనం పార్కులో ఉన్న వారితో కలిసి ఎక్సర్సైజ్ చేస్తూ అక్కడ ఉన్న వారితో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

ప్రతీకార రాజకీయాల కోసం అంబేద్కర్‌ను అవమానిస్తారా.. సీఎం రేవంత్‌పై దాసోజు శ్రవణ్ ధ్వజం

హైదరాబాద్, ఏప్రిల్ 15ప్రతీకార రాజకీయాల కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్మారక చిహ్నమైన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని ఆయన ధ్వజమెత్తారు.

ఈ మేరకు ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఆయన బహిరంగ లేఖ విడుదల చేశారు.మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న దురభిమానం, అహంకారం, ప్రతీకార రాజకీయాలతోనే రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగాన్ని ఉల్లంఘించారన్నారు. అంబేద్కర్ దళితుడు కావడం వల్లే ఆ మహనీయుడిని అవమానిస్తారా అని ఆయన భగ్గుమన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేదర్ నిర్లక్ష్యం చేస్తూ, అగౌరవపరిచి సీఎం రేవంత్‌రెడ్డి తన అగ్రవర్ణ దురహంకారాన్ని, భూస్వామ్య ఆధిపత్యాన్ని తెలియజేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మరెక్కడాలేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించారనే సీఎం రేవంత్‌రెడ్డి రాజ్యాంగ బాధ్యతను విస్మరించారు అనుకోవాలా లేక రాజకీయ ప్రతీకారం ద్వేషంతో ఈ చర్యకు పాల్పడ్డారనుకోవాలా అని ఆయన ప్రశ్నించారు. ప్రతీకార రాజకీయాలు ముఖ్యమంత్రి పదవినే కించపరిచినట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సామాజిక సున్నిత పాలనకు నైతిక దిక్సూచిగా నిలిచే అంబేదర్ అతిపెద్ద విగ్రహాన్ని జాతీయ స్మారక చిహ్నంగా కేసీఆర్ ఆవిష్కరించడమే కాకుండా రాష్ట్ర సచివాలయానికే ఆ మహనీయుడి పేరు పెట్టి దార్శనికుడిగా నిలిచారని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు..

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
మహాకవి సినారె కళాపీఠం నిర్వహణలో
(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక, సేవా సంస్థ)
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
రోడ్డు భద్రతా వారోత్సవాలు - 2024 సందర్భంగా
ప్రమాద రహిత ఆర్టీసి ఉత్తమ డ్రైవర్లకు

సేవా పురస్కార ప్రదానం

సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు, ప్రముఖకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్
ముఖ్య అతిథి & సన్మాన కర్త : శ్రీ వి.సి. సజ్జనార్ గారు, ఐ.పి.ఎస్. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, TS RTC
విశిష్ట అతిథి : శ్రీ బైస దేవదాసు గారు, సంపాదకులు, నేటి నిజం దినపత్రిక
ప్రత్యేక అతిథి : శ్రీ వి. వెంకటేశ్వర్లు గారు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గ్రేటర్ హైదరాబాద్ జోన్, TS RTC
గౌరవ అతిథి : శ్రీ ఖుస్రో షాఖాన్ గారు, రీజనల్ మేనేజర్, సికింద్రాబాద్, TS RTC
శ్రీ ఎస్. భీంరెడ్డి గారు, డిప్యూటి రీజనల్ మేనేజర్, (ఓ) సికింద్రాబాద్,TS RTC
శ్రీమతి ఆర్. కవిత గారు, డిప్యూటి రీజనల్ మేనేజర్, (ఓ) కూకట్‌పల్లి, TS RTC
శ్రీ ఎల్. రాంమోహన్ గారు, డిపో మేనేజర్, కంటోన్మెంట్, సికింద్రాబాద్
ఆత్మీయ అతిథి : శ్రీ దాసరి దయానంద్ రెడ్డి గారు, ప్రముఖ సమాజ సేవకులు, హైదరాబాద్
కార్యక్రమ సమన్వయం : డా॥ పోరెడ్డి రంగయ్య గారు, అధ్యక్షులు, తేజ సాహిత్య సేవాసంస్థ

ఆహ్వానించువారు
శ్రీ మల్లెకేడి రాములు, అధ్యక్షులు, మహాకవి సినారె కళాపీఠం
సెల్: 8897726645

వేదిక: రవీంద్ర భారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు) హైదరాబాద్
తేది: 18-04-2024 (గురువారం) సమయం: సా॥ 6.00 గం॥లకు

పురస్కార గ్రహీతలు

శ్రీ ఆర్. సురేశ్ గారు, డ్రైవర్, హకీంపేట డిపో (E.No. 204965)
శ్రీ బి. వెంకటేశ్వర్లు గారు, డ్రైవర్, మేడ్చల్ డిపో (E.No. 270735)
శ్రీ ఎం. రమేశ్ గారు, డ్రైవర్, కుషాయిగూడ డిపో (E.No. 202736)
శ్రీ సిహెచ్. వి.ఆర్. రెడ్డి గారు, డ్రైవర్, రాజిగంజ్ డిపో (E.No. 203060)
శ్రీ బి. స్వామి గారు, డ్రైవర్, ఉప్పల్ డిపో (E.No. 204492)
శ్రీ సి. నరసింహ గారు, డ్రైవర్, మియాపూర్ డిపో (E.No. 204654)
శ్రీ సురేశ్ గారు, డ్రైవర్, కంటోన్మేంట్ డిపో (E.No. 205348)
శ్రీ జి. సమ్మయ్య గారు, డ్రైవర్, HCU డిపో (E.No. 204979)
శ్రీ కె.ఎన్. రావు గారు, డ్రైవర్, కూకట్‌పల్లి డిపో (E.No. 205145)
శ్రీ పి. కృష్ణారెడ్డి గారు, డ్రైవర్, చెంగిచర్ల డిపో (E.No. 206442)
శ్రీ ఎం.డి. అజీజ్ గారు, డ్రైవర్, జీడిమెట్ల డిపో (E.No. 208001)

ఈ సమావేశంలో సికింద్రాబాద్ రీజియన్ పరిధిలోని గౌరవ డిపో మేనేజర్లు, సి.ఐ.లు, ఎస్.డి.ఐ.లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందింగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

కుమారి శర్వాణిశ్రియ బృందంచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

భక్తులపై పూజారులు, ఆలయ సిబ్బంది కర్రలతో దాడి.

డెహ్రాడూన్, ఏప్రిల్ 15: కొందరు భక్తులను పూజారులు, ఆలయ సిబ్బంది కర్రలతో కొట్టారు. దీంతో దాడి నుంచి తప్పించుకునేందుకు భక్తులు పరుగులు తీశారు. చివరకు పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌కు చెందిన కొందరు వ్యక్తులు, సిద్ధపీఠ్‌లోని దక్షిణ్ కాళీ మందిర్‌ను సందర్శించారు. అయితే వారు బైక్‌లపై అక్కడకు రావడంతో ఆలయంలో పార్కింగ్ అంశంపై వివాదం చెలరేగింది.

కాగా, వాగ్వాదం కాస్తా ఘర్షణకు దారితీసింది. దీంతో పూజారులు, ఆలయ సిబ్బంది కలిసి ఆ భక్తులపై దాడి చేశారు. కర్రలతో వారిని కొట్టారు. తప్పించుకునేందుకు కొందరు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఆలయం సమీపంలో వాహనాలపై వెళ్తున్న వారు కూడా ఈ దాడి వల్ల ఇబ్బందిపడ్డారు.

మరోవైపు ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని చక్కదిద్దారు.

అయితే ఈ ఘర్షణకు సంబంధించి ఎవరి నుంచి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు పూజారులు, ఆలయ సిబ్బంది కలిసి కర్రలతో భక్తులను దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఓటమి భయంతోనే గులకరాయి డ్రామా- బొండా ఉమా

అమరావతి, ఏప్రిల్ 15: ఓటమి భయంతోనే ముఖ్య మంత్రి జగన్ గులకరాయి డ్రామా ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ పోలిటి బ్యూరో సభ్యుడు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి , బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. కోడి కత్తి, తరహాలో గులక రాయి డ్రామాకు కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాస్ సూత్రధారులని విమర్శించారు.

నగరంలోని ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంట్రల్ నియోజకవర్గంలో ముందస్తు ప్రణాళికతో సీఎంపై దాడి చేయించారన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వంకా శ్రీను అనే రౌడీ షీటర్ తో ఈ పని చేయించినట్లు- తమకు సమాచారం వచ్చిందన్నారు. వంకా శీను పై ఈ దాడి సంఘటనకు సంబంధించి అనుమానాలు ఉన్నాయన్నారు. ముఖ్య మంత్రి పై హత్య యత్నం అని వైసిపి నాయకులు చెపుతున్నా వైసిపి కార్యకర్తలు ఒకరు నమ్మడం లేదన్నారు. గులకరాయి దాడి డ్రామా అని వైసిపి నేతలకు అర్థం కావడంతో ఒకరు కూడా రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలుపలేదన్నారు. కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాస్ కాల్ డేట బయట పట్టాలని డిమాండ్ చేశారు.ముఖ్య మంత్రి వచ్చే సమయంలో కరెంట్ ఎందుకు తీశారో సమాధానం చెప్పాలన్నారు.

జరిగిన ఘటన పై వెంటనే సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలన్నారు. ఐపాక్, ముఖ్యమంత్రి ప్లాన్ అటర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. నందిగాము, ఎర్రగొండ పాలెంలో చంద్రబాబు మీద దాడి జరితే ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. టిడిపి నాయకుడు, మాజీ కార్పోపరేటర్ చెన్నుపాటి గాంధి కున్ను పోతే 307 సెక్షన్ నమోదు చేయలేదన్నారు. అధికార పక్షానికి ఒక న్యాయం ప్రతిపక్షలకు మరొక న్యాయమా అని ప్రశ్నించారు. తాము అధికారం లోకి వచ్చాక దీని వెనుక ఎవరున్నారో వాస్తవాలు బయట పెడతామన్నారు.జరిగిన ఘటన పై గవర్నర్‌ను కలుస్తామన్నారు. వేల్లంపల్లికి కన్నుకు తగిలిందా..లేదా అనే వాస్తవలు కావాలంటే విటడియా సమక్షంలో కంటి పరీక్షలు చేయించాలన్నారు. సానుభూతి కోసం చంద్రబాబుపై ఘటన జరిగిన నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ-లో ఉన్న తనపైన నోటికి వచ్చినట్లు- ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎంపై దాడి కేసు విచారణ సీబీఐకి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సీబీఐ విచారణ జరపాలని కోరడానికి గవర్నర్ ను కలవనున్నట్లు బొండా ఉమా తెలిపారు.

జగన్‌పై దాడి.. బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా? : పవన్ కల్యాణ్

అమరావతి, ఏప్రిల్ 15:ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై విచారణను పోలీసులతోనే చేయించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుబట్టారు. రాయి దాడి జరగడానికి అధికారులు ఏర్పాటు చేయాల్సిన భద్రతా లోపమే కారణమని.. ఆ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయించడం సరికాదని పవన్ కల్యాన్ అన్నారు.

ఈ దాడి విషయంలో డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించి ముందు విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ముందుగా సదరు అధికారులను బదిలీ చేసి, సచ్ఛీలత కలిగిన అధికారులకు విచారణ బాధ్యత అప్పగిస్తేనే గులక రాయి విసిరిన చేయి? ఆ చేయి వెనక ఉన్నదెవరో బయటపడుతుంది. సూత్రధారులు, పాత్రధారులెవరో తేలుతుంది అని అన్నారు.

గతంలో జగన్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా పరదాలు కట్టి వెళ్లేవారని.. చెట్లు కూడా కొట్టేసేవారని అన్నారు. అంతటి థ్రెట్ ఉన్న జగన్.. ఏ ఉద్దేశంతో విజయవాడ సిటీలో కరెంటు లేనప్పుడు చీకట్లో యాత్ర చేశారని ప్రశ్నించారు. అక్కడ పరదాలు కట్టడం, చెట్లూ ఎందుకు కొట్టలేదని ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటించి ఎన్నికల సభలో పాల్గొన్నప్పుడే సెక్యూరిటపరమైన లోపాలు వెల్లడయ్యాయి అనే విషయాన్ని ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. ఇలాంటి అధికారులు ఉంటే ప్రధానమంత్రి మరోసారి పర్యటించినప్పుడూ ఇంతే నిర్లక్ష్యం ప్రదర్శిస్తారు. వీళ్లతో ఎన్నికలు ఎలా పారదర్శకంగా నిర్వహించగలరు? ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టిపెట్టాలి" అని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు.

దుండిగల్‌లో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఢీకొట్టిన కారు.. టెక్ మహింద్రా వర్సిటీ విద్యార్థి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 15దుండిగల్ ఓఆర్ఆర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం వేగంగా దూసుకొచ్చిన కారు.. ఓఆర్ఆర్ సమీపంలో అదుపుతప్పి జ్యోతీరావు ఫూలే విగ్రహాన్ని ఢీకొట్టింది. దీంతో టెక్ మహింద్రా యూనివర్సిటీకి చెందిన ఓ విద్యార్థి మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.

మృతుడిని వరంగల్‌కి చెందిన అన్నమనేని మేఘాంశ్‌గా గుర్తించారు. అతడు టెక్ మహింద్రా వర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని చెప్పారు. సాయి మానస్, శ్రీ చరణ్ రెడ్డి, అర్నవ్ గాయపడ్డారని, ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉందన్నారు. . ప్రమాదానికి అతివేగమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అయోధ్య రామయ్యకు సూర్య తిలకం..! ఆలయంలో దర్శన సేవల్లో మార్పులు..!

హైదరాబాద్, ఏప్రిల్ 15 శ్రీరామనవమికి అయోధ్య నగరం ముస్తాబవుతున్నది. 500 సంవత్సరాల తర్వాత వేడుకలుజరుగుతుండడంతో ఘనంగా నిర్వహించేందుకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నది. అయితే, శ్రీరామ నవమి ఉత్సవం రోజున భక్తులు అపురూప ఘట్టాన్ని వీక్షించబోతున్నారు. బాల రాముడి నుదుటన సూర్య భగవానుడి కిరణాలు ప్రసరించనున్నాయి. ఈ నెల 17న మధ్యాహ్నం 12.16 గంటలకు దాదాపు ఐదు నిమిషాల ఈ అద్భుత దృశ్యం భక్తులను కనువిందు చేయనున్నది.

ఈ మేరకు సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నట్లు రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. సోమవారం అయోధ్యకు చేరుకున్న ఆయన నవమి ఉత్సవాల జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహించనున్నారు. రామనవమికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సులభంగా రామ్‌లల్లా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ.. 19వ తేదీ వరకు వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్రీరామ నవమి రోజున రామ్‌లల్లా దర్శన సమయాలు మారుతాయన్నారు. బ్రహ్మ ముహూర్తంలో తెల్లవారు జామున 3.30 గంటల నుంచి మంగళ హారతి, అభిషేకం, అలంకరణ, దర్శనాలు ఉంటాయన్నారు. ఉదయం 5.00 గంటలకు శృంగార్ హారతి ఉంటుందని పేర్కొన్నారు. దర్శనాలు, పూజా కార్యక్రమాలు ఏకకాలంలో కొనసాగుతాయని.. నైవేద్యం సమర్పించే సమయంలో కొద్దిసేపు దర్శనాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. రాత్రి 11 గంటల వరకు దర్శనాలు ఉంటాయని.. పరిస్థితులకు అనుగుణంగా భోగ్, శయన హారతి ఉంటుందని చెప్పారు.

హనుమాన్ దీక్షాదారులకు అన్నదానం

వేములవాడ, ఏప్రిల్ 15: వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి ఐదవ వార్డులో బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది హనుమాన్ దీక్షపరులకు సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు

వేములవాడ, ఏప్రిల్ 15: వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఎల్లయ్య ఆదేశాల మేరకు మహాలక్ష్మివీధి ఎస్సీ కాలనీ, మహాలక్ష్మి వీధి అంగన్వాడి కేంద్రాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ కనకమ్మ, అంగన్వాడి టీచర్లు కృష్ణకుమారి సరోజన యాక్టివిటీస్ పోగ్రాం చేయించి, ప్రీ స్కూల్ పై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షాదారులకు అన్నదానం

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి ఐదవ వార్డులో బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది హనుమాన్ దీక్షపరులకు సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

పెద్దమ్మ-పెద్ది రాజుల దీవెనలు ప్రజలందరిపై ఉండాలి -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామినివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో మొదటి నుంచి అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15 భారతరత్న, రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అవమానించడమంటే దేశ ప్రజలను.. భారత రాజ్యాంగాన్ని అవమానించడమేనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చరిత్రలో మొదటి నుంచి అంబేద్కర్‌ను అవమానించుకుంటూ వచ్చిందని, భారత రత్న అవార్డును ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో నిలబడితే కూడా అంబేద్కర్‌ను ఓడించారని ఆయన గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల అతి పెద్ద విగ్రహానికి సీఎం, మంత్రులు నివాళులు అర్పించకపోవడం, ప్రాంగణం గేటు మూసి వేయడం ఆయనను అవమానించడమేనన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అంబేదర్ జయంతి సందర్భంగా మంత్రులు, సీఎం నివాళులు అర్పించక పోగా ప్రజలు, ప్రజా సంఘాలు గానీ వెళ్లకుండా స్మృతివనానికి తాళాలు వేయడం దుర్మార్గమన్నారు. భారీ విగ్రహాన్ని కేసీఆర్ స్థాపించారనే అకసుతోనే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదే నిజమైతే కేసీఆర్ కట్టిన సచివాలయంలో కూర్చోవడం మానేయాలని, కేసీఆర్ కట్టిన మిషన్ భగీరథ నుంచి తాగునీరు ఇవ్వకుండా దమ్ముంటే ఇంకో వ్యవస్థతో నీళ్లివ్వాలని మాజీ మంత్రి సవాల్ విసిరారు. ఎన్నికల్లో స్వయంగా అంబేద్కర్ పోటీ చేస్తే కాంగ్రెస్సే ఓడించిందని.. ఆ తర్వాత దాదాపుగా నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా? కానీ వారి హయాంలో అంబేదర్‌కు భారతరత్న ఇవ్వడానికి మనసు రాలేదన్నారు.

ఇది కాంగ్రెస్ పార్టీకి అంబేదర్‌పై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమన్నారు. కాంగ్రెసేతర వీపీ సింగ్ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చారన్నారు. దళితులను, మైనారిటీలను కాంగ్రెస్ కేవలం ఓటు బ్యాంకుగా భావిస్తున్నది .. ఎవరికైనా భ్రమలు ఉంటే తొలగించుకోవాలన్నారు. అంబేదర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజలను అవమానించడమే వ్యతిరేకించడమేనని, కాంగ్రెస్ వ్యవహరించిన తీరు పట్ల క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇకపై నుంచి పోరాటం బీజేపీపై అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్ని రోజులు ఏం చేశారని నిలదీశారు. బీజేపీపై పోరాడే దమ్ము బీజేపీకి లేదన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలు కేసీ వేణుగోపాల్‌కు అర్థం కావని.. కాంగ్రెస్‌కు ఓట్లు, సీట్లే తెలుసని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ లేదనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ మిషన్ 15 అంటున్నారని, చేతనైతే పకన ఒకటి తీసేసి 5 గెలిపించుకోవాలని సవాల్ విసిరారు.

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో విషాదం.. -హాస్టల్ భవనం పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యా

అమరావతి ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో విషాదం చోటుచేసుకుంది. హాస్టల్ భవనం పైనుంచి దూకి సురేఖ అనే విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. తీవ్రగాయాలతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ సదరు విద్యార్థిని చనిపోయింది. ప్రస్తుతం సదరు విద్యార్థిని ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సురేఖ స్వస్థలం ప్రకాశం జిల్లా జంగంగుంట్ల అని పోలీసులు తెలిపారు. విద్యార్థిని మృతికి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

పోలీసులు సోదాలలో 1400 కిలోల బంగారం స్వాధీనం

చెన్నై ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: 1400 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో జరిగింది. పోలీసులుత తెలిపిన వివరాల ప్రకారం?. శ్రీ పెరుంబదుదూర్-కుంద్రత్తూర్ రహదారిలో వెళ్తున్న ప్రైవేటు సెక్యూరిటీ వాహనంలో పోలీసులు సోదాలు జరిపారు. తనిఖీలు నిర్వహించగా లారీలో 1000 కిలోల బంగారం, మరో మినీ కంటెయినర్‌లో 400 కిలోల బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని చెన్నై విమానాశ్రయం నుంచి శ్రీ పెరుంబుదూర్ ప్రాంతం మన్నూర ంలోని ఓ గోదాముకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. 400 కిలోల బంగారానికి ఆధారాలు ఉన్నాయని, మిగిలిన దానికి లేవని పోలీసులు తెలిపారు.

అచ్చంపేట్ నియోజకవర్గంలో కేవలం 10 మంది ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రం

హైదరాబాద్ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రతి ఓటుకు విలువ ఇవ్వాలన్న లక్ష్యంతో ఎన్నిలక సంఘం అతి పిన్న అనుబంధ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తోంది. మారుమూల గిరిజన ప్రాంతాల్లో కూడా పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసింది. ఇది వరలోనైతే కొన్ని ప్రాంతాల్లో 20 కిమీ. దూరం వెళ్లి ఓటేయాల్సి వచ్చేది. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో మార్పులు తెచ్చారు.నాగర్ కర్నూల్ లోని అచ్చంపేట్ అసెంబ్లీ నియోజకవర్గంలో మల్లాపూర్ 'పెంట' వద్ద కేవలం 10 మంది ఓటర్ల కోసం అనుబంధ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా నలగొండలోని దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో బుదిద్ గట్టులోని అంగన్ వాడీ కేంద్రంలో అనుబంధ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా ఓటర్లు పది మందే.తెలంగాణలోని నాగర్ కర్నూల్, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల్లో మొత్తంగా 10 అతి పిన్న పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల సంఖ్య 10 నుంచి 26 మందే. వీరిలో చాలావరకు ఎస్టీలు, చెంచులు, లంబాడీలు, కోయ జాతికి చెందిన వారు. ఇదివరలో వీరు మూడు నుంచి 20 కిమీ. దూరం వరకు వెళ్లి ఓటేసేవారు.రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు మే 13 న పోలింగ్ జరుగనున్నది.

రెండు రోజుల నుంచి ఏపీలో రాజకీయ క్రీడలు

- ఏపీ సీఎం జగన్ పై దాడి ఒక డ్రామా
-ఏపీలో ప్రజలను పక్కదారి పట్టించే విధంగా సాక్షి రాతలు
- సీఎం పై దాడి పై పోలీసులు సమాధానం చెప్పాలి
-టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్

ఢిల్లీ ఏప్రిల్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రెండు రోజుల నుంచి ఏపీలో రాజకీయ క్రీడలు జరుగుతున్నాయని టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తెలిపారు. నేడు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ సీఎం జగన్ పై దాడి ఒక డ్రామా అని అన్నారు. ఏపీలో ప్రజలను పక్కదారి పట్టించే విధంగా సాక్షి రాతలు ఉన్నాయన్నారు. రాయి ఘటనకు వ్యూహకర్త సజ్జల అని పేర్కొన్నారు. మాటువేసి మట్టుబెట్టే కుట్ర చేస్తున్నారని సాక్షిలో రాసుకున్నారన్నారు. వైసీపీ నేత ఔతూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి రాష్ట్రంలో నాలుగు రోజుల్లో సంచలనం సృష్టించే న్యూస్ ఉంటుంది అని సోషల్ మీడియాలో పెట్టారని కనకమేడల తెలిపారు."గతంలో శ్రీధర్ రెడ్డి అనే అతను జడ్జీలను సైతం బెదిరించారు. జడ్జీలను తిడుతూ పెట్టిన పోస్టులపై చర్యలు తీసుకోవాలని సీబీఐని ఏపీ హైకోర్టు ఆదేశించింది. సంచలనం ముందే తెలుసా ? సీఎం పర్యటనలో మనుషులనే కాదు చెట్లనూ నరికేశారు. 14 వ తేదీన సీఎం భద్రతను గాలికి వదిలేశారు? సీఎంపై రాయి ఘటన తర్వాత సాక్షిలో కథనం రాయడం దానికి మంత్రులు గగ్గోలు పెట్టడం రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేశారు. విజయవాడలో సీఎం పర్యటన అంటే నాలుగు గంటల ముందు ట్రాఫిక్ బంద్ చేస్తారు" అని కనకమేల అన్నారు."ప్రజలు నరకం చూస్తున్నారు. సీఎం పై దాడి పై పోలీసులు సమాధానం చెప్పాలి. జగన్ ఉద్దేశ్యాన్ని గ్రహించలేదా పోలీసులు? రాయి ఘటన జరిగిన రాత్రి కరెంట్ తీసేశారు. డీజీపీ, సీపీ ఎవరు ఆదేశాలు ఇచ్చారు. పోలీసులు ఏం చేస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు కుట్ర అన్నారు. జగన్‌కు వెళ్లంపల్లికి అదే రాయి తగిలింది. సీఎం ను హత్య చేయడానికి రాయి తీసుకొని వేస్తారా?" అని కనకమేడల రవీంద్ర కుమార్ ప్రశ్నించారు.

పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-కాంగ్రెస్ పార్టీలో నూకలమర్రి వాసుల చేరికలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామం నుండి బిఆర్ఎస్ మండల నాయకులు, ఏసుక్రీస్తు శిష్య బృందం సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు సోమవారం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయలన్నారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు, ఎస్సి,ఎస్టీ,బీసీ లకు సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వల వలన కేంద్ర,రాష్ట్రలకు ఒరిగింది ఏమి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలో, దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతు ందన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనకు స్వీకారం చుట్టారని దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరు కుంటున్నారని అన్నారు. తెలం గాణ రాష్ట్ర సమితి పేరుతో అధికా రంలోకి వచ్చిన గత పాలకులు తెలం గాణ పదాన్ని దూరం చేసుకున్న నాడే ప్రజలతో పేగు బంధం తెగిపోయింది అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచు తూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు రొమాల ప్రవీణ్, యాదవ సంఘునికి చెందిన మెడిదల పరుశురాములు,మెడిదల శ్రీనివాస్,పోట్ల మధు,ఏసుక్రీస్తు శిష్య బృందం బస రాజు, రజక సంఘం చెందిన కొత్తకొండ రమేష్, దేవయ్య, హమాలి సంఘానికి చెందిన సుంకపాక శంకరయ్య వారి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

బీజేపీ పాలనలో దేశం సుభిక్షం

-పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ ని గెలిపించాలి
-బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్-దీప

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15:(నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో డాక్టర్ చెన్నమనేని వికాస్-దీప దంపతులు కార్యకర్తలతో కలిసి తన బూత్ లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ ఒక వైపు మోడీ మరో వైపు ఇండియా కూటమి అంటూ కేడీలు ఉన్నారని, చాలా మంది కేడీలకు బేడీలు పడి తీహార్ జైలుకు పంపించడం జరిగిందన్నారు. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నీతి, నిజాయితీతో దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తున్నారన్నారు. అలాంటి నాయకున్ని మనం గెలిపించుకోవాలని, కనుక బండి సంజయ్ ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి, మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. 500 సంవత్సరాల ప్రజల ఆకాంక్ష మేరకు రామ మందిర నిర్మాణాన్ని చేస్తే ఒకవైపు సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటున్నారన్నారు. నరేంద్ర మోడీ సబ్కా సాత్ సబ్కా వికాస్ అంటుంటే ఇండియా కూటమి సబ్కా సర్వనాష్ అంటుందన్నారు. నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వ గురువుగా చేస్తుంటే ఇండియా కూటమి మాత్రం విచ్చిన్న పాలన చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. మరి ఇవన్నీ గమనించి వారికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సరైన గుణపాఠం నేర్పించాలని కోరుకుంటున్నన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే సోనియా గాంధీ కుటుంబం బాగుంటుంది, బిఆర్ఎస్ కి ఓటేస్తే కేసిఆర్ కుటుంబం బాగుంటుందని, ఒక్క భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తేనే మన అందరి కుటుంబం బాగుంటుందని స్పష్టం చేశారు. బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని తిరిగి ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతు భరోసా ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. 15,000ల రుపాయలు సహాయం అందించాలని, రైతులను ఆదుకొని యెడల వేములవాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కమిషన్లు, కరప్షన్ అని, అలాగే కొత్తగా కరువు వచ్చిందని రైతులు అనుకుంటున్నారుని ఎద్దేవా చేశారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ గెలిపించి, మరోసారి నరేంద్ర మోడీ గెలుపుకై కృషి చేయాలని కోరారు.

వినూత్న ఎస్ కె యు లను ప్రారంభించిన ట్రావెల్ అండ్ లైఫ్ స్టైల్ బ్రాండ్ స్విస్ మిలిటరీ , దక్షిణ భారతదేశం లో విస్తరించాలని ప్రణాళిక

హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రీమియం మరియు వినూత్న ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జీవనశైలి బ్రాండ్, స్విస్ మిలిటరీ, దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, ట్రావెల్ గేర్ విభాగంలో కొత్త ఎస్ కె యు లను ప్రారంభించినట్లు వెల్లడించింది. స్విస్ మిలిటరీ తమ నూతన ట్రావెల్ గేర్ ఉత్పత్తులను పరిచయం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని శక్తివంతమైన మార్కెట్ ద్వారా నడపబడుతుంది. స్విస్ మిలిటరీ యొక్క ఈ వ్యూహాత్మక చర్య భారతీయ వినియోగదారుల యొక్క పెరుగుతున్న ఆకాంక్షలు మరియు ప్రీమియం లగేజ్ , ట్రావెల్ గేర్‌ల కోసం పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉంటుంది. కొత్త ఉత్పత్తి శ్రేణిలో 8-వీల్ డిజైన్‌లు , అల్యూమినియం ట్రాలీల వంటి ప్రత్యేక స్పెసిఫికేషన్‌లతో వివిధ రంగులలో తొమ్మిది ట్రావెల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇవి కార్యాచరణ మరియు సరసమైన ధర పరంగా పరిశ్రమలో నూతన ప్రమాణాలను ఏర్పరుస్తాయి. స్విస్ మిలిటరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనూజ్ సాహ్నీ మాట్లాడుతూ , " తమ ఆవిష్కరణలు , విస్తరణ ప్రయాణాన్ని స్విస్ మిలిటరీ కొనసాగిస్తున్నందున, మా సరికొత్త శ్రేణి ట్రావెల్ గేర్ ఉత్పత్తులను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది. మా లక్ష్యం కేవలం మా కస్టమర్ల అంచనాలను అందుకోవటం మాత్రమే కాదు, వాటిని అధిగమించడం , ఈ తాజా కలెక్షన్ అసమానమైన నాణ్యత మరియు కార్యాచరణను అందించడంలో మా అంకితభావాన్ని సూచిస్తుంది..." అని అన్నారు. దక్షిణ భారతదేశంలో స్విస్ మిలిటరీ విస్తరణలో అచలా కమర్షియల్ వెంచర్స్ వంటి రిటైలర్‌లతో కీలకమైన భాగస్వామ్యాలు తోడ్పాటు వుంది ''దక్షిణ భారతదేశంలో మా కార్యకలాపాలను విస్తరించడం అనేది ఈ ప్రాంతంలో మా కస్టమర్‌లకు సేవలందించాలనే మా నిబద్ధతలో ఒక కీలకమైన ముందడుగు. హైదరాబాద్, చెన్నై మరియు త్రివేంద్రంలో మా ప్రస్తుత కార్యకలాపాలతో , దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలలో మా పరిధిని విస్తరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము'' అని స్విస్ మిలటరీ, మేనేజింగ్ డైరెక్టర్,అనుజ్ సాహ్నీ అన్నారు.

55 వేల ఉద్యోగాలను సృష్టించిన 'అప్‌గ్రాడ్'- ఆరు లక్షల మంది నిపుణులకు శిక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 15 ఆసియాలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ స్కిలింగ్, వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ మేజర్‌లలో ఒకటైన 'అప్‌గ్రాడ్' ఒకే సంవత్సరం యాభై ఐదు వేల ఉద్యోగాలు సృష్టించిందని అప్‌గ్రాడ్ సహ వ్యవస్థాపకుడు, ఎండీ మయాంక్ కుమార్ తెలిపారు. వార్షిక ప్లేస్‌మెంట్‌లలో స్థిరమైన వృద్ధి, ఈ ఉద్యోగాల కల్పనతో ఎఫ్వై24 ముగించామన్నారు. కొత్త ఉద్యోగాలు, కెరీర్ స్విచ్‌లు, ప్రమోషన్ల ద్వారా దాదాపు మూడు వేల మంది జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వార్షిక సీటీసీ రూ. 4.5 ఎల్పీఏ నుంచి గరిష్టంగా రూ. 1.80 కోట్ల వరకు ఉంటుందన్నారు. మార్కెటింగ్, డేటా, టెక్ డొమైన్‌లలో నియామకాలు బలంగా ఉన్నాయన్నారు. దాదాపు 50 శాతం మంది అభ్యాసకులు ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో ఉన్నా?రన్నారు. మిగిలిన వారు పూణే, కోల్‌కతా, హైదరాబాద్, నోయిడా, గుర్గావ్, అహ్మదాబాద్‌లలో ఉన్నారని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ప్రాంతాలు కూడా ప్రతిభను ప్రరోత్సాహించే మార్కెట్‌లుగా ఉన్నాయన్నారు. కోవిడ్ అనంతరం మహిళా నిపుణులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి లేదా 'రిటర్నిషిప్' ప్రోగ్రామ్‌ల ద్వారా వర్క్‌ఫోర్స్‌లో తిరిగి ప్రవేశించడానికి ప్రోత్సాహం ఉందన్నారు. దాదాపు మూడింట రెండు వంతుల మహిళా నిపుణులు చేరారన్నారు. అప్‌గ్రాడ్ జెన్ఏఐ, డేటా,బేఐ/ఎంఎల్, టెక్నాలజీలో ఉచిత కోర్సుల కోసం 1.4 లక్షలకు పైగా నమోదు చేసుకున్నారన్నారు. తక్షణ నైపుణ్యం అప్‌ల కోసం ఇండియా ఇంక్ నుంచి నిరంతర డిమాండ్‌కు భరోసా ఇస్తుందన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.